ఆర్మీ జవాన్ చంద్రశేఖర్‌కు నివాళి

కొత్తూర్, ఆగస్టు 22. ప్రభాతవార్త :
లడఖ్‌లో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 9మంది ఆర్మీ సైనికులు మృతి చెందగా వారిలో షాద్ నగర్ నియోజకవర్గంలోని కొందుర్గు మండలం తంగేళ్లపల్లి పరిధిలోని తిరుమల దేవునిపల్లి గ్రామానికి చెందిన జవాన్ చంద్రశేఖర్ అమరులయ్యారు. దీంతో ఆయన పార్థివదేహం సోమవారం రాత్రి తన స్వగ్రామానికి కొత్తూర్ మీదుగా తిరుమల దేవునిపల్లికి తరలిస్తున్న క్రమంలో కొత్తూర్ పురపాలిక కేంద్రం లో పార్థివదేహాన్ని తరలిస్తున్న వాహనాన్ని కొద్దిసేపు నిలిపి ఆయనకు ఘన నివాళి అర్పించారు. ఈసం దర్భంగా పట్టణ ప్రజలు ఎంతో ఉద్వేగానికి లోనయ్యారు. దేశ రక్షణ విధుల్లో భాగంగా తన ప్రాణాలు కోల్పోయిన చంద్రశేఖర్ సేవలను ఈ దేశం ఎంతో కాలం గుర్తించుకుంటుందన్నారు. నివాళులర్పించిన వారిలో కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్, బాతుక దేవేందర్‌యాదవ్, మాదారం నరసింహ్మాగౌడ్, వీరమోని దేవేందర్‌ముదిరాజ్, మాదారం కృష్ణగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నరేష్, సురేష్‌గౌడ్, డి.అనిల్, బండి శ్రావణ్, ఎం.విజయ్, బండి రాము, బండి సాయి, వి.నరసింహముదిరాజ్, నాయకులు, ప్రజలు ఉన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

మైనార్టీల లబ్ధిదారుల ఎంపికలో గ్రామీణ ప్రాంతానికి అన్యాయం

-చెక్కులను పంపిణీ చేస్తే ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వరా అంటూ ఆందోళన
-దళితబంధు లబ్దిదారుల ఎంపిక కూడ పారదర్శకంగా జరగాలి
-వాడీవేడిగా జడ్పీ సర్వసభ్య సమావేశం
-పేదలు ఆర్థికంగా అభివృద్ధి సాధించే దిశగా సంక్షేమ పథకాల అమలు - మంత్రి సిహెచ్ మల్లారెడ్డి
-పాల్గొన్న జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్, జడ్పీ సిఇఓ

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, సిఇఓ దేవసహాయం.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 22,ప్రభాతవార్త
మైనార్టీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించటం లబ్దిదారుల ఎంపికలో గ్రామీణ ప్రాంత మైనార్టీ (ముస్లింలకు)లకు అన్యాయం జరిగిందని, జిల్లా వ్యాప్తంగ జిహెచ్ఎంసి,మున్సిపల్ ప్రాంతాలకు వందలాది లబ్దిదారులను ఎంపిక చేస్తే, మేడ్చల్ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతం వారికి కేవలం 17మంది లబ్దిదారులను (మైనార్టీలకు) మాత్రమే చెక్కులను పంపిణీ చేయటం దారుణమని పలువురు ప్రజాప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగ మైనార్టీ (ముస్లీం)ల లబ్దిదారుల ఎంపిక, దళితబంధు లబ్దిదారుల ఎంపిక విషయంపై సర్వసభ్య సమావేశంలో వాడీవేడిగా సభ చర్చ కొనసాగింది. మంగళవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి అధ్యక్షతన జడ్పీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగ మైనార్టీల లబ్దిదారుల ఎంపిక విషయం కూడ సంబంధిత అధికారులు, ఎంపిడిఓలు ఎంపిపిలకు, జడ్పీటిసిలకు, కోఆప్షన్ సభ్యులకు కనీస సమాచారం ఇవ్వకపోవటం దారుణమని జడ్పీ కోఆప్షన్‌సభ్యులు జహీర్, జడ్పీ వైస్‌చైర్మన్ వెంకటేశ, ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసిలు ఎం.అనితలాలయ్య, శైలజ లు జడ్పీ సర్వసభ్య సమావేశంలో అధికారుల తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. మైనార్టీలకు సంబంధించి గతంలో ఉన్న సంక్షేమ పథకాలకు సంబంధించి చేశారని, ఇక మైనార్టీ బంధు ఇవ్వాల్సి ఉందని అధికారులు సమాచారం ఇస్తారని జడ్పీసిఇఓ దేవసహాయం తెలిపారు. దీనికి జిల్లా మైనార్టీ అధికారి ఖాసీం స్పందిస్తూ ఎంపిడిఓల ద్వారానే లబ్దిదారుల ఎంపిక జరిగిందని, జనాభా ప్రాతిపదికన జరిగినట్లు, ఇక నుంచి లబ్దిదారుల ఎంపికకు సంబంధించి అధికారులతో పాటు ప్రజాప్రతినిధులకు కూడ సమాచారం ఇస్తామని అన్నారు. జడ్పీ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి స్పందించి వెంటనే ఎంపిడిఓలతో పాటు జడ్పీటిసిలు, ఎంపిపిలకు,కోఆప్షన్‌సభ్యులకు కూడ మైనార్టీ బంధు లబ్దిదారుల ఎంపికకు సమాచారం ఇవ్వాలని జిల్లా అధికారిణి ఆదేశించారు. అదే విధంగ దళితబంధు లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగ నియమ నిబంధనల ప్రకారం జరగాలని,కొందరు దళితబంధు ఇప్పిస్తామంటూ దళితుల నుంచి కొందరు నాయకులు డబ్బులు వసూల్ చేస్తున్నారని,మభ్యపెడుతున్నారని ఘటకేసర్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి ఆరోపించారు. ఓ మాఫియాలా మారిందని, అర్హులైన వారిని ప్రజాప్రతినిధుల సమక్షంలో లబ్దిదారుల ఎంపిక జరగాలని ఆయన అన్నారు. దీనికి జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి అలాంటి ఆరోపణలు ఉంటే రాతపూర్వకంగ ఇవ్వాలని, దళితబంధును పారదర్శకంగ నిర్వహిస్తున్నామని, రెండవ విడతలో కూడ జాబితాలను సిద్ధం చేయటం ఎమ్మెల్యే,మంత్రి సమక్షంలో ఎంపికలు జరుగుతాయని అన్నారు. డిపిఓ రమణమూర్తి ఇచ్చిన జాబితాలో జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల పేరు ఉండి కేవలం చీర్యాల గ్రామం పేరు గల్లంతు కావటంపై వైస్‌చైర్మన్ వెంకటేశ జిల్లాలో చీర్యాల గ్రామం లేదా అంటూ ప్రశ్నించారు. గ్రామపంచాయతీలకు నిధుల సర్దుబాటు జాబితాల్లో చీర్యాల లేకపోవటంతో అవాక్కయ్యారు. డిపిఓ స్పందిస్తూ జిల్లాలో ఉందని, పేరును పరిశీలిస్తానని అన్నారు. చీర్యాలలో పేదలు ఇళ్లు నిర్మించుకుంటే ఇళ్లను కూల్చివేస్తున్నారని, పేదలకు అన్యాయం జరగకుండ ఇంటి నెంబర్లు ఇవ్వాలని, ఇంటి పన్నులు తీసుకోవాలని వైస్‌చైర్మన్ వెంకటేశ కోరారు. జిఓ నెంబరు 52కోసం ఘటకేసర్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి కృషి చేసి తెచ్చారని మంత్రి మల్లారెడ్డి అభినందిస్తూ పేదల ఇళ్ల ఇంటి నెంబర్ల, ఇళ్ల నిర్మాణాల,పలు విషయంలపై పరిశీలించాలని అధికారులకు సూచించారు. బొమ్మరాసిపేట్ గ్రామంలో భూములపై, ఇళ్ల నిర్మాణాల విషయంపై కేసులు ఉంటే హెచ్ఎండిఎ ఎలా అనుమతులు ఇస్తారని ఎంపిపి డి.ఎల్లుబాయి బాబు అధికారులను ప్రశ్నించారు. మంత్రి మల్లారెడ్డి స్పందిస్తూ హెచ్ఎండిఎ వారు అన్ని చూసి పరిశీలించి ఇస్తారని, కేసులు ఉంటే వారు చూసుకుంటారని సమాధానం ఇచ్చారు. జిల్లా గ్రంధాలయ సంస్థలో 20కోట్ల రూపాయలు నిధులు ఉన్నట్లు, మేడ్చల్ నియోజకవర్గంలో 4కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు ఆ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ..ఈ సర్వసభ్య సమావేశంలో మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ మైనార్టీల

.జడ్పీ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారుల దృశ్యం

కు, బిసిలకు ఆర్థిక సహాయం అందించటంతో పాటు పాత ఇళ్లు ఉన్నవారికి గృహలక్ష్మి పథకం కింద 3లక్షల రూపాయలు మంజూరు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ నెల 26న మూడు వేల మందికి నియోజకవర్గంలో గృహలక్ష్మి ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందన్నారు. రెండవ విడతలో 1100మందికి దళితబంధు నియోజకవర్గంలో ఇవ్వనున్నట్లు వివరించారు. ఐదు మండలాల్లో కమిటీలు వేసి లబ్దిదారుల జాబితా సిద్ధం చేస్తామన్నారు. రెండవ విడత కూడ త్వరలోనే గృహలక్ష్మి పథకం కింద ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందని మంత్రి మల్లారెడ్డి వివరించారు. దళితబంధు, మైనార్టీ బంధు, బిసిబంధుల ద్వారా పేదలకు ఆర్థిక సహాయం అందనున్నట్లు ఆయన వివరించారు. గ్రామాల మహిళలకు శిక్షణ కోసం 1500కుట్టుమిషన్లు అందినట్లు, మరో 200కుట్టుమిషన్లు శాఖ ద్వారా రానున్నట్లు మంత్రి మల్లారెడ్డి వివరించారు. తెలంగాణ ప్రభుత్వం పేదలను ఆదుకోవటానికి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో సంక్షేమ శాఖలపై మాత్రమే ఎక్కువగ చర్చలు జరిగాయి. ఈ సమావేశంకు జిల్లా అధికారులు హాజరు కాని వారికి మెమోలు ఇవ్వాలని జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్యకు సూచించారు. ఎదు లాబాద్ గ్రామపంచాయతీ నిధులు ఖాతాలు మారటంపై విచారణ జరిపినా పంచాయతీ కార్యదర్శిపై తగు చర్యలు తీసుకోవటంలో ఆలస్యం జరుగుతుందని ఎంపిపి సుదర్శన్‌రెడ్డికి తెలిపారు. చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, పలువురు జడ్పీటిసిలు, ఎంపిపిలు, కోఆప్షన్ సభ్యులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజల ఆర్థిక స్వావలంబనే కెసిఆర్ లక్ష్యం : మంత్రి సబితారెడ్డి

లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి సబితారెడ్డి

కందుకూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త:
బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముఖ్య మంత్రికేసిఆర్ నాయకత్వం లోని బిఆర్ ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు.మంగళవారం కందుకూరు మండల కేంద్రంలోని హైద్రాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి 765 పైన ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్తను ప్రారంబించారు. అనంతరం స్తానిక టంకరి రాంరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ప్రభుత్వం ప్రకటించిన బిసి, ఎంబిసి, బిసిబందుపథకం కింద లబ్దిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరికి రూ లక్షరూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని నియోజకవర్గం లొని వారికి 300 వందల మందికి రూ 3 కోట్ల రూపాయల చెక్కులను జెడ్పిచైర్పర్సన్ డా అనితాహరినాద్‌రెడ్డి, ఎంఎల్‌సిలు సురభివాణిదేవి, దయానంద్‌గుప్త, లతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన లబ్దిదారులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అధునికతతో కుల వృత్తులవారు ఉపాధి అవకాశాలను కోల్పోతున్నారని దానివలన ఆయా కుటుంబాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుందన్నారు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు జీవనోపాధిలో ఆయా కులవృత్తుల వారు సమకూర్చే వస్తువుల వలన జీవన ప్రయాణం సాగేదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయా కులాలకు చెందిన వృత్తులను మెరుగుపరుస్తు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని సూచించారు. సిఎం కేసిఆర్ ప్రజలకు సేవలందించే వారికి మల్లి అవకాశం కల్పించారని దానికి నియోజకవర్గం ప్రజలు ఆశీర్వదిస్తే నియోజకవర్గానికి పూర్తిస్తాయి సేవలు అందిస్తానని నమ్మిన ప్రజల రుణం తీర్చుకుంటానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజలనుండిజేజే ద్వానాలు వినిపించాయి. ఈ కార్యక్రమంలో మండల జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, ఎంపిపి జ్యోతిపాండు, వైస్ఎంపిపి శమంతప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చేర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మన్నె జయేందర్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు యస్ రాజశేఖర్‌రెడ్డి, బిసి వెల్‌ఫేర్ ఇడి విమల, ఆయా శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

ప్రజలకు భరోసా కల్పించేందకే కవాతు

- తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్ - ప్రత్యేక పోలీసు బలగాలతో ఫ్లాగ్ మార్చ్

తాండూరులో ఫ్లాగ్ మార్చి నిర్వహిస్తున్న పోలీసులు

తాండూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త :
శాంతి భద్రతలపై ప్రజలకు భరోసా కల్పించేందకు పోలీసు శాఖ ఆద్వర్యంలో ప్రత్యేక బలగాలతో కవాతు నిర్వహించడం జరిగిందని తాండూరు డిఎస్పీ శేఖర్ గౌడ్ అన్నారు. మంగళవారం తాండూరులో 99వ బెటాలియన్ హాకింపేట్ రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది తో కలిసి తాండూరు సబ్ డివిజన్ పోలీసుల ఆద్వర్యంలో పట్టణంలో ఫ్లాగ్ మార్చి నిర్వహించారు. తాండూరు డిఎస్పీ శేఖర్ గౌడ్ నేతృత్వంలో పట్టణ, రూరల్ సీఐలు రాజేందర్‌రెడ్డి, రాంబాబుల ఆద్వ ర్యంలో పాత తాండూరు గడి ప్రాంతం నుండి రైల్వే స్టేషన్, వినాయక్‌చౌక్, గాంధీచౌక్, భద్రప్పగుడి, బస్వన్నకట్ట, వివిహెచ్ఎస్ రోడ్డు, శివాజీచౌక్ మీదుగా ఇందిరాచౌక్ వరకు ఫ్లాగ్ మార్చి నిర్వహించారు. అనంతరం పట్టణ శివారులోని రాజీవ్ కాలని, ఇందిరమ్మ కాలనీలో కూడా ప్రత్యేక బలగాలతో ఫ్లాగ్ మార్చి నిర్వహించారు. ఈ ఆసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. శాంతి భద్రతలపై ప్రజలకు భరోసా కల్పించేందకు పోలీసు శాఖ ఆద్వర్యంలో ప్రత్యేక బలగాలతో కవాతు నిర్వహించడం జరిగిందని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని అన్నారు. వచ్చే ఎన్నికలను ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకొనేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతి ఓటరు ఎలాంటి అపోహలకు పోకుండా నిర్భయంగా ఓటు హక్కు ను వినియోగించుకునేలా భరోసా కల్పించేందకు ఫ్లాగ్ మార్చి నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదేవిదంగా తాండూరులో వచ్చే వినాయక చవితి, నిమజ్జన వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఎఫ్ డిఎస్పీ రాహు జాడే, నియోజకవర్గంలోని వివిధ మండలాల ఎస్ఐలు, ఆర్ఏఎఫ్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఎన్‌స్పెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

26న చేవెళ్లలో జరిగే కాంగ్రెస్ బహిరంగ సభకు భారీగా తరలిరావాలి

-మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

తోడు దొంగలు కర పత్రాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్, డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి

వికారాబాద్,ఆగష్టు 22, ప్రభాతవార్త:
ఈ నెల 26న చేవెళ్లలో జరిగే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, ఎస్సీ, ఎస్టీలు అధిక సంఖ్యలో తరలి రావాలని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్, డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ నివాసంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిలు ముఖ్యతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఈ బహిరంగ సభలో ముఖ్యతిథులు ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను చేయనున్నట్లు పేర్కొన్నారు. వరంగల్ లో రైతు డిక్లరేషన్, హైదరాబాద్‌లో యువ డిక్లరేషన్ మాదిరి ఎస్సీ, ఎస్టీ ల అభ్యున్నతి కోసం ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీ తరఫున చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 24 జిల్లాలోని తాండూరు, వికారాబాద్, పరిగి నియోజకవర్గ కేంద్రాల్లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సన్నాహక సమావేశాలు నిర్వహించన్నుట్లు పేర్కొన్నారు. 26న జరిగే భారీ బహిరంగ సభకులు 2 లక్షల వరకు ప్రజలను తరలివచ్చేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ, కౌన్సిలర్లు సుధాకర్‌రెడ్డి, మురళి, ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కిషన్‌నాయక్, సీనియర్ నాయకులు అనంత్‌రెడ్డి, రెడ్యానాయక్, రాఘుపతిరెడ్డి, చాపల శ్రీనివాస్, పెండ్యాల అనంతయ్య,విజయ్‌కుమార్, యాదయ్య, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బీఆర్ఎస్, బీజేపీ లు తోడు దొంగలు అనే కర పత్రాన్ని ఆవిష్కరించారు.

పలు గ్రామాల్లో అక్రమ కట్టడాల కూల్చివేత

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త: మండలంలోని ప్రతాప సింగారం, కాచవాని సింగారం గ్రామాల్లో ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను రెవెన్యూ అధికారులు మంగళవారం జేసీబీ యంత్ర సహాయంతో కూల్చివేసినట్లు తెలిపారు. ప్రతాప సింగారంలోని సర్వేనెంబరు 52లో అక్రమంగా నిర్మించిన మూడు ఇండ్లు, కాచవాని సింగారంలోని సర్వేనెంబరు 66లో అక్రమంగా నిర్మించిన మరో మూడు ఇండ్లను రెవెన్యూ అధికారులు జేసీబీ యంత్ర సహాయంతో కూల్చివేసినట్లు తెలిపారు. ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు నిర్మిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు.

కాచవాని సింగారంలో అక్రమ నిర్మాణాలను జేసీబీ యంత్ర సహాయంతో కూల్చివేస్తున్న రెవెన్యూ అధికారులు

మేడ్చల్‌లో బీఆర్ఎస్ నాయకులు సంబరాలు

మేడ్చల్‌లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్, ఆగస్టు 22, ప్రభాతవార్త ః
కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డిని మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినందుకు గాను మేడ్చల్ పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు వేడుకలు నిర్వహించారు. మేడ్చల్‌కు విచ్చేసిన మంత్రి మల్లారెడ్డి ఈ వేడుకల్లో పాల్గొని ముందుగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల సమర్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి, బిఆర్ఎస్ మున్సిపల్ అధ్య క్షుడు శేఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి విష్ణుచారీ, కౌన్సిలర్లు స్వామి, సాయికుమార్, శ్రీనివాస్‌రెడ్డి, దేవ, కో ఆప్షన్ సభ్యురాలు గీతా మధూకర్, నాయకులు నర్సింహారెడ్డి, నరేందర్, సత్యనారాయణ, సందీప్‌గౌడ్, వెంకటేష్, రవి, ప్రతాప్, శైలేందర్, విజయ్‌రావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

-బైక్‌ను ఢీకొన్న కంపెనీ బస్సు
-బైక్ పెట్రోల్ ట్యాంకు పగిలి బస్సు,బైక్ దగ్ధం

రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు బస్సు, బైక్ దగ్ధం అయిన దృశ్యం

శామీర్‌పేట, ఆగస్టు 22, ప్రభాతవార్త
కొల్తూర్-పోతారం గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందారు. ప్రమాదవశాత్తు ఈ సంఘటనలో బస్సు, బైక్‌లు కూడ దగ్ధం అయ్యాయి. మంగళవారం ఉదయం జీనోమ్‌వ్యాలీ (తుర్కపల్లి) పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూడుచింతలపల్లి మండలంలోని కొల్తూర్-పోతారం గ్రామాల మధ్య రోడ్డు ప్రమాదం జరిగింది. జీనోమ్‌వ్యాలీ పోలీసుల కథనం ప్రకారం సిద్దిపేట్ జిల్లా మర్కూర్క మండలంలోని వరదరాజ్‌పూర్ గ్రామానికి చెందిన మార్కు సంపత్‌కుమార్‌గౌడ్ (35) మంగళవారం ఉదయం 5గంటల సమయంలో వరదరాజ్‌పూర్ నుంచి తాను తుర్కపల్లి-కొల్తూర్ గ్రామాల పరిధిలో గల తాను పనిచేసే యూజియా కంపెనీకి తన బైక్‌పై వస్తుండగ కొల్తూర్ నుంచి పోతారం వైపునకు వెళ్తున్న కంపెనీ బస్సు టిఎస్07 యుజి1692గల ఆ బస్సు డ్రైవర్ అతివేగంగ కంపెనీ బస్సును నడుపుతూ బైక్‌ను ఢీకొన్నట్లు తెలిపారు. దీంతో బైక్ నడుపుతున్న సంపత్‌కుమార్‌గౌడ్ కింద పడి తలకు, ఛాతిభాగంపై బలమైన గాయాలు అయి అక్కడిక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఆ బస్సు డ్రైవర్ బైక్‌ని సుమారు 100మీటర్ల దూరం వరకు బస్సు బైక్‌ను లాక్కెళ్లటం జరిగిందన్నారు. అయితే ఆ బైక్ పెట్రోల్ ట్యాంకు పగిలి మంటలు వచ్చి బస్, బైక్ కూడ ఆ రెండు పూర్తిగ దగ్ధం (కాలిపోయాయి) అయినట్లు తెలిపారు. జీనోమ్‌వ్యాలీ పోలీస్ స్టేషన్ సిఐ రాజగోపాల్‌రెడ్డి పర్యవేక్షణలు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఓటమి భయంతోనే రెండు చోట్ల కెసిఆర్ పోటీ

- కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు
- కర్నాటక ఎన్నికల తరువాత ప్రజల్లో గణనీయమైన మార్పు
- రాహుల్ గాంధీ సభతో తెలంగాణ కాంగ్రెస్ పుంజుకుంది
- వచ్చె నెలలో షాద్‌నగర్‌లో 3లక్షల మందితో బీసీ డిక్లరేషన్ సభ ఏర్పాటు చేస్తాం : వీహెచ్
- స్థల పరిశీలన చేసిన కాంగ్రెస్ నాయకులు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వి.హనుమంతరావు, తదితరులు.

షాద్‌నగర్, ఆగస్టు 21, (ప్రభాతవార్త) :
మాటి మాటికి దేశానికే ఆదర్శనం అని చెప్పుకునే ముఖ్యమంత్రి కేసీఆర్ తన సొంత నియోజకవర్గంలోనే ఓడిపోతాడన్న భయంతోనే గజ్వేల్, కామారెడ్డి రెండు చోట్ల పోటీ చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో వచ్చే నెలలో బీసీ డిక్లరేషన్ సభను ఏర్పాటు చేయాలన్న నిర్ణయంతో స్థల పరిశీలన కోసం మంగళవారం షాద్‌నగర్ పట్టణానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, పీసీసీ జాయింట్ సెక్రటరీ పటేల్ రమేష్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో కలిసి షాద్‌నగర్ జాతీయ రహదారి సమీపంలోని వై జంక్షన్ వద్ద స్థలాన్ని పరిశీలించారు. అనంతరం వీర్లపల్లి శంకర్ స్థానిక వీ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమి తథ్యమని, గ్రామగ్రామాన ప్రజలు తిరస్కరిస్తున్నారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి సొంత ఇలాకలోనే ఓటమి తప్పదని తెలుసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కామారెడ్డిని సహితం ఎంచుకున్నారని ఆయన అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో మన రాష్ట్రంలో ప్రజల్లో విప్లవాత్మక మార్పు వచ్చిందని, ఇదే బీఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేయడానికి నాందిగా మారిందని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్‌తో కాంగ్రెస్ పార్టీ పుంజుకోవడం జరిగిందన్నారు. బీసీ క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయాలని వి.హనుమంతరావు అన్నారు. ఓబీసీకి ప్రత్యేక మినిస్ట్రీ అవసరం ఉందని, 50 శాతం రిజర్వేషన్ సిలింగ్ తొలగించాలన్నారు. బీసీ వ్యక్తి ప్రధాన మంత్రిగా ఉండి బీసీలకు న్యాయం చేయలేకపోతున్నాడని మోడీని ఆయన విమర్శించారు. అందువల్లనే దేశంలో ఓబీసీ కులం ప్రకారం జనగణన జరగాలన్నారు. బీసీల బలం ఎంటో చూపించడానికే వచ్చె నెలలో షాద్‌నగర్‌లో బీసీ డిక్లరేషన్ సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సభను విజయవంతం చేయడానికి పెద్ద ఎత్తున సమీకరణ జరుగుతుందని ఆయన వివరించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ ఖజానా నింపుకోవడానికి మందు సీసా విప్పకుండానే రెండువేల కోట్లు సమకూర్చుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు బయపడే ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ వారికే అధిక సీట్లు కేటాయించారని ఆయన విమర్శించారు. అందులో భాగంగానే పట్నం మహేందర్‌రెడ్డి పార్టీ వీడుతాడు అన్న భయంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రిపదవీ ఇస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. అధికారం, మీడియా, లక్షల కోట్ల డబ్బులు, కాంట్రాక్టర్లు మంది మార్భల

అరె కటిక సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని సర్పంచ్‌కు వినతి

అవుశాపూర్ గ్రామ సర్పంచ్ కావేరిని సూర్యవంశీ అరె కటిక సంఘం ప్రతినిధులు కలిసి సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం.

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త: అవుశాపూర్ గ్రామానికి చెందిన సూర్యవంశీ అరె కటిక సంఘం వారు మంగళవారం గ్రామ సర్పంచ్ వై. కావేరిని కలిసి తమ సంఘ భవన నిర్మాణం కొరకు స్థలం కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. మండలంలోని అవుశాపూర్ గ్రామానికి చెందిన సూర్యవంశీ అరె కటిక సంఘం ప్రతినిధులు కంగన్కార్ దశరథ, కంగన్కార్ కిషన్, కె. పరమేశ్ తదితరులు సర్పంచ్ ఏనుగు కావేరిని కలిసి తమ కుల సంఘం భవన నిర్మాణానికి గ్రామంలో స్థలం కేటాయించాలని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. సర్పంచ్‌తో పాటు కార్యదర్శి సునీత, నాయకుడు వై. మచ్చేందర్ రెడ్డి, పి. సాయిలును కలిసిన వారిలో సంఘం ప్రతినిధులు కె. సాయినాథ్, కె. రాజారాం, కె. సత్యనారాయణ, జగదీశ్, నవీన్, ఉమామహేశ్,రఘుకులేశ్ పాల్గొన్నారు.

మంత్రి మల్లారెడ్డిని కలిసి అభినందనలు తెలిపిన కొర్రెముల గ్రామస్తులు

రెండో దఫా ఎమ్మెల్యే టిక్కెట్టు లభించినందుకు మంత్రి మల్లారెడ్డిని కలిసి అభినందనలు తెలిపిన కొర్రెముల బీఆర్ఎస్ నాయకుడు యెరుకల దుర్గారాజు గౌడ్ తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త: మండలంలోని కొర్రెములకు చెందిన బీఆర్ఎస్ నాయకులు మంగళవారం మంత్రి మల్లారెడ్డిని ఆయన నివాసంలో కలిసి రెండో దఫా ఎమ్మెల్యే టిక్కెట్టు పొందినందుకు అభినందనలు తెలిపారు. కొర్రెముల గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు యెరుకల దుర్గారాజు గౌడ్ తన అనుచరులతో మంత్రిని కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి గెలుపు కొరకు కృషి చేస్తామని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో యెరుకల దుర్గరాజు గౌడ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు కోళ్ల యాదగిరి తదితరులున్నారు.

మేడ్చల్ మండలంలో వేడుకలు

మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్ గ్రామంలో టపాకాయలు కాల్చి వేడుకలు జరుపుకుంటున్న బిఆర్ఎస్ నేతలు

మేడ్చల్, ఆగస్టు 22, ప్రభాతవార్త ః మంత్రి మల్లారెడ్డికి మరోసారి ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి టికెట్ రావడంతో మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్, రాజబొల్లారం గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు వేడుకలు జరుకున్నారు. ఈ సందర్భంగా టపాకాయకులు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డబిల్‌పూర్‌లో మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి, ఉప సర్పంచ్ సత్యనారాయణ, వార్డు సభ్యులు రామోదర్‌రెడ్డి, హరిప్రసాద్, నాయకులు భాగ్యరెడ్డి, అశోక్, ఉప్పరి శ్రీనివాస్, సంజీవయ్య, మల్లేష్, సార శ్రీనివాస్, పొట్టి శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, రాజశేఖర్, మురళి, నందు, రమేష్, సురేష్, నర్సింగ్, టిల్లు, గంగారాం, రాజబొల్లారంలో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, నాయకులు మహేష్, మోహన్‌బాబు, రవి నాయక్, శ్రీనివాస్, లక్ష్మీ నారాయణ, భిక్షపతి, మల్లేష్, వెంకట్, రమేష్, అనిల్, నగేష్, భాస్కర్ పాల్గొన్నారు.

సీలింగ్ భూమిలో అక్రమ లే అవుట్ నిలుపుదల చేయాలని వినతి

సీలింగ్ భూమిలో అక్రమ లే అవుట్ నిలుపుదల చేయాలని తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేస్తున్న ఉపసర్పంచ్ కొల్కూరి మహేష్

కీసర,ఆగస్టు22,ప్రభాతవార్తః సీలింగ్ భూమిలో అక్రమంగా చేస్తున్న లే అవుట్‌ను నిలుపుదల చేయాలని అంకిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ కొల్కూరి మహేష్ మంగళవారం తహశీల్దార్ అశోక్‌కుమార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మాట్లాడుతూ అంకిరెడ్డిపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 780/బి సీలింగ్ భూమిలో అక్రమ లే అవుట్ నిర్మిస్తున్నారు. కరెంటు స్థంబాలు, రోడ్లు వేస్తున్నారన్నారు. గతంలో తహశీల్దార్‌కి ఫిర్యాదు చేయడం కూడా జరిగిందన్నారు. వెంబడే తహశీల్దార్ ఇట్టి భూమిలో నోటీసు బోర్డు కూడా పెట్టారన్నారు. ఈ బోర్డును అక్రమ నిర్మాణదారులు తీసివేశారని అన్నారు. వెంటనే అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లలిత, గణపతి, నాగేష్, లింగేశ్వర్, పద్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తా

కీసర,ఆగస్టు22,ప్రభాతవార్తః మేడ్చల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుండి టికెట్ ఇవ్వడంతో కీసరగుట్ట ఆలయ చైర్మన్ తటాకం రమేష్‌శర్మ వేద పండితులతో కలిసి శాలువాతో సన్మానించి ఆశీర్వచనం చేశారు. ఈ ట్రస్టు బోర్డు మెంబరు రాగుల రమేష్, మాజీ ఎంపిటిసిలు బెలిదె రమేష్‌గుప్తా, మచ్చాని జంగయ్యయాదవ్, నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటింగ్‌లో పాల్గొనాలి

-వయో వృద్ధులకు ఓటింగ్‌పై అవగాహన

-కలెక్టరేట్‌లో జరిగిన ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం..సన్మానాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 22, ప్రభాతవార్త

ప్రతి ఓటరు తప్పనిసరిగ ఓటింగ్‌లో పాల్గొనాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగ వారిని సన్మానించారు. ఆ తరువాత ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు స్వీప్ ప్రచార కార్యక్రమంలో వయోవృద్ధులకు,సీనియర్ సిటిజన్స్‌కు ఓటింగ్ మిషన్‌పై ఓటు వేసే విధానంపై ఆయన అవగాహణ కల్పించారు. పోలింగ్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రంలో సదుపాయాల కల్పన, పలు అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరు గురించి ప్రయోగాత్మకంగ వివరిస్తూ కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్స్‌ల పనితీరుపై అనుమానాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగ అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైంది ఓటు హక్కు వినియోగం అని అన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎనబై ఏళ్లు పై బడిన వయోవృద్ధులు, దివ్యాంగులు వారు తమ ఇంటి నుంచే ఓటు హక్కును వినియోగించుకునే వెసులుబాటును కల్పించిందని ఆయన వివరించారు. ఇంటి నుంచి ఓటు వేయాలనుకున్న వారు ఎన్నికల ప్రకటన వెలువడిన మీదట నిర్ణీత ఫారం నింపి తమ అభ్యర్థనను తెలియజేస్తే పోలింగ్ అధికారి నేతృత్వంలోని సిబ్బంది వారి ఇంటి వద్దకు వచ్చి సీక్రెట్ బ్యాలెట్ విధానాన్ని అనుసరిస్తూ ఓటు హక్కును వినియోగించుకునేలా చూస్తారని అన్నారు. దీనిలో డిఆర్ఒ హరిప్రియ, స్వీప్ నోడల్ అధికారి శ్రీనివాస్‌మూర్తి, శామీర్‌పేట తహసీల్దార్ సత్యనారాయణ, కలెక్టరేట్‌లోని రెవెన్యూ విభాగం సూపరిండెంట్ రాజేశ్వర్‌రెడ్డి, సిబ్బంది, వయోవృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఓటింగ్‌పై వయోవృద్ధులకు అవగాహన కల్పిస్తున్న మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,పాల్గొన్న అధికారులు

సంక్షేమ పథకాల అమలులో మైనార్టీల పట్ల వివక్ష తగదు

-ఎంఐఎం పార్టీ తాలూకా అధ్యక్షులు ఎస్టీ.గుల్షన్

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఐఎం పార్టీ తాలూకా అధ్యక్షులు

కొడంగల్,ఆగష్టు 22ప్రభాతవార్త

సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం మైనార్టీల పట్ల వివక్ష చూపడం తగదని ఎంఐఎం పార్టీ తాలూకా అధ్యక్షులు ఎస్టీ.గుల్షన్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు మైనార్టీ నిరుపేద మహిళలకు స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్‌లు అందిస్తున్నామని ప్రభుత్వం ప్రకటన చేయడం జరిగిందన్నారు. అయితే కుట్టు మిషన్‌లను ఎంతమందికి అందించారో ఎలాంటి సమాచారం అందించడం లేదన్నారు. అలాగే మైనార్టీలకు రూ.1లక్ష ఆర్థిక సహాయం చేస్తామని ప్రభుత్వం నిరుపేద మైనార్టీలను గుర్తించి అందించాలని డిమాండ్ చేశారు. ముస్టీంలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటూ ఎన్నికల సమయంలో రూ.500,1000 ఆశ చూపి ఓట్లు దండుకోవడం తప్ప వారి అభివృద్ధికి చేసేందేమి లేదన్నారు. ప్రభుత్వం కొత్తగా ఇల్లు లేని వారికి స్వంత స్థలం ఉన్నవారికి గృహలక్ష్మీ పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి అందిస్తామన్న ఆర్థిక సహాయం అర్హులైన నిరుపేదలకే అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పోంలో ఎం ఐఎం పార్టీ అద్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు ఎండీ.ముర్తుజా, అజర్, షేక్ రుమాన్, అర్షద్, ఏజాజ్, ముస్తఫా, జఫర్, ముబీన్, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు ఒక్క సీటు కేటాయించకపోవడం దారుణం

పాపన్నపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ కులానికి చెందిన ఏ ఒక్కరికి శాసనసభ స్థానాల నుంచి పోటీ చేసేందుకు బిఆర్ఎస్ అధినేత, సిఎం కెసిఆర్ ఏ ఒక్కరికి అవకాశం ఇవ్వకపోవడం పట్ల సంఘం మండల నాయకులు నీరుడి సత్యం ముదిరాజ్, పుట్టి కిరణ్‌ముదిరాజ్ విచారం వ్యక్తం చేశారు. శాసనసభలో ముదిరాజ్‌ల గొంతు వినిపించకుండా శాసనసభ స్థానాలను కేటాయించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ముదిరాజ్‌ల ఓట్లతో పదవిని అధిష్టించిన సిఎం కేసిఆర్ వారిని విస్మరించడం దారుణమన్నారు. రానున్న ఎన్నికల్లో ముదిరాజ్‌లు తగు గుణ పాఠం చెప్పడం తథ్యమని వారు హెచ్చరించారు. ఉమ్మడి మెదక్ జిల్లా పటాన్‌చెరు స్థానం నీలం మధుముదిరాజ్‌కు, సంగారెడ్డి నుంచి పులిమామిడి రాజుముదిరాజ్‌కు టికెట్లు ఇవ్వకుండా ముదిరాజ్‌లను దూషించిన కౌశిక్‌రెడ్డికి టికెట్ కేటాయించడాన్ని ముదిరాజ్‌లు గమనిస్తున్నారని, ఎన్నికల్లో ముది రాజ్‌లు తగు విధంగా బిఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పాలని వారు పిలుపు నిచ్చారు. ముదిరాజ్‌లను విస్మరించిన బిఆర్ఎస్ పార్టీ నుంచి బండ ప్రకాశ్ బయటకు రావాలని సూచించారు. త్వరలోనే బిఆర్ఎస్‌పై ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కార్యచరణను ప్రకటిస్తామన్నారు.

ముదిరాజ్‌లకు ఒక్కస్థానం కల్పించక పోవడం సిగ్గుచేటు

మాజీ సర్పంచ్ గుర్రాల అశోక్‌ముదిరాజ్

నర్సాపూర్, ఆగస్టు 22, ప్రభాతవార్త: రాష్ట్రంలో 60 లక్షల మంది జనాబా కలిగిన ముదిరాజ్‌లకు బిఆర్ఎస్ పార్టీ ఒక్క అసెంబ్లీ స్థానం కేటా యించకపోవడం సిగ్గుచేటని రుస్తుంపేట మాజీ సర్పంచ్ గుర్రాల అశోక్ ముదిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విదానాలను అవలంభిస్తుందన్నారు. ఇప్పుడైన ముదిరాజ్‌లు కళ్లు తెరిచి ఒకసారి ఆలోచించాలన్నారు. ముదిరాజ్‌లు కేవలం చేపలు పట్టడం, ఓట్లు వేయడం తప్ప ముదిరాజ్‌లు ఎమ్మెల్యేలు కావడానికి అర్హులు కారా అని ఆయన ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో ముదిరాజ్ లసత్తా చూపి బిఆర్ఎస్ ఎర్రికి ఓట్ల తో తగిన బుద్ధి చెప్పాలన్నారు. తెలంగాణాలో ఉన్న బిసి లు, ఎస్సీలు, ఎస్టీలు,మైనార్టీల కులాల వారిగా ఎమ్మెల్యే సీట్లు కేటాయించి గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు.

వరసిద్ధి సన్నిదిలో భక్తుల సందడి

న్యాల్‌కల్, ఆగస్టు 22, ప్రభాతవార్త: శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని హద్నూర్ గ్రామ శివారులోని స్వయంభూవు శ్రీవరసిద్ధి వినాయకుడి ఆలయం భక్తులతో సందడిగా మారింది. శ్రావణ మాసంతోపాటు వినాయకుడికి ఇష్టదినమైన మంగళవారం కావడంతో హద్నూర్ గ్రామస్థులు, పరిసర గ్రామాలు, జహీరాబాద్ మండలంలోని దిడిగి, కొత్తూర్ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని స్వయంభూవు విగ్రహానికి చందన లేపనం చేసి రంగురంగు పూలు, గరకతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

మనూర్, ఆగస్టు 22, ప్రభాతవార్త: మండల కేంద్రంలో డాల్పిన్ దాబాలో మంగళవారం విగ్రాం రామాగౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్టు ఆధ్వర్యంలో విగ్రాం శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో కొనసాగిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వి నియోగం చేసుకున్నారు. రామాగౌడ్ చిత్రపటానికి పూజలు నిర్వహించి నివా ళులర్పించి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వైద్య శిబిరానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకుని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య శిబిరానికి చేరుకున్న ప్రజలకు వైద్య పరీక్షలు అందించడంతోపాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవ్, నాయకులు సిరూర్ సాయిలు, అంబగౌడ్, రాజు, శంకర్ గౌడ్, యూసుఫ్, అంజుగౌడ్, కుర్ణం శ్రీనివాస్, దుమ్మ రాజు, శంకర్ గౌడ్, క్రిష్ణమూర్తి, క్రిష్ణ, జిన్నా, అశోక్, క్రిష్ణగౌడ్, పవన్, మహేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేత

మనూర్, ఆగస్టు 22, ప్రభాతవార్త: ఉచిత డ్రైవింగ్ లైసెన్సులకు దర ఖాస్తు చేసుకున్న యువకులకు మంగళవారం ఎంబిఆర్ ఫౌండేషన్ చైర్మన్, నారాయాఖేడ్ ఎమ్మెల్యే తనయుడు మహారెడ్డి రోషన్‌రెడ్డి రిజిస్ట్రేషన్ పత్రా లను అందచేశారు. డ్రైవింగ్ లైసెన్సులకు దరఖాస్తులు చేసుకున్న అర్హులైన వారికి అందేలా చూస్తామని రోషన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రతి రోజు 50 మంది చొప్పున రిజస్ట్రేషన్ పత్రాలను అందడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విఠల్‌రావుపాటిల్, ఉవత అధ్యక్షులు బిరేదార్ శివశంకర్, మార్కెట్ కమిటి డైరెక్టర్ ముజీబ్, యువకులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

రామచంద్రాపుం, ఆగస్టు 22, ప్రభాతవార్త: అకాల మృతి చెందిన రామ చంద్రాపురం ఎస్సీ బస్తీకి చెందిన కుటుంబానికి పిఎన్ ఫౌండేషన్ కోశాధికారి బూరుగడ్డ రాకేష్‌రాజ్ మంగళవారం ఆర్థిక సహాయం అందచేశారు. కుటుంబ పెద్ద కానరాని లోకాలకు చేరిపోవడంతో కుటుంబ సభ్యులు పడుతున్న పాట్లను ఫౌండేషన్ దృష్టికి తేగా వెంటనే స్పందించిన ఫౌండేషన్ కోశాధికారి రాకేష్ రాజు వెంటనే 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు.

సిఎం కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

నర్సాపూర్, ఆగస్టు 22,ప్రభాతవార్త: నేడు మెదక్‌లో సిఎం కెసిఆర్ బహి రంగసభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో వారు మాట్లాడుతూ, 9 సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడిపించిందన్నారు. ఈ సంద ర్భంగా ఈనెల 23న మెదక్‌లో నిర్వహించే సిఎం కెసిఆర్ బహిరంగ సభకు నర్సాపూర్ నియోజక వర్గం నుండి 650 వాహనాల్లో 40 వేల మందిని తరలించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థచైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మున్సిపల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, నాయకులు అశోక్‌గౌడ్, పైడి శ్రీధర్‌గుప్త, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్లు రాజుయాదవ్, వెంకట్రామ్‌రెడ్డి,ఇంచార్జులు ఆదర్శ్‌రెడ్డి, మాణిక్యం, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, పాల్గొన్నారు.

ఆటోను ధ్వంసం చేసిన గుర్తు తెలియని దండగులు

కొల్చారం, ఆగస్టు 22 ప్రభాతవార్త: మండల పరిధిలోని సం గాయి పేట గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన గడ్డం నరేష్ తన ఆటోను రోజు మాదిరిగానే అతని ఇంటి ముందు నిలిపి ఉంచారు. సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ఆటోను ధ్వంసం చేశారు. బాధితుడు నరేష్ మాట్లాడుతూ తన జీవనాధారమైన ఆటోను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారని, ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

మానవ సేవే మాధవ సేవగా సేవలు అందిస్తున్నాం

-హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్‌గౌడ్

శివ్వంపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త: మానవ సేవే మాధవ సేవ లక్ష్యంగా ప్రసాద్ చారిటబుల్ ట్రస్టు తరపున సేవలు అందిస్తున్నామని హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్ద గౌని శివకుమార్‌గౌడ్ అన్నారు. గూడురు గ్రామం లోని కస్తూరిబా గాంధీ బాలికల హాస్టల్‌కు 2 లక్షలు వెచ్చించి సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. మంగళవారం జిల్లా విద్యాధికారి రాధాకిషన్, మండల విద్యాధికారి బుచ్చానాయక్, పాఠశాల ప్రత్యేక అధికారి మంజులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తల్లిదండ్రుల పేర్లపై ట్రస్టుల ద్వారా అనేక విధాలుగా సేవలు అం దిస్తున్నామన్నారు. భగళాముఖి శక్తిపీఠం ఉపాసకులు శాస్త్రుల వెంకటే శ్వరశర్మ మాట్లాడుతూ శివకుమార్‌గౌడ్ చేస్తున్న మహోన్నత కార్యక్రమాలు చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాగరి నర్సయ్య, కొత్తపేట కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించి చౌటకూరు సర్పంచ్

చౌటకూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త: రానున్న శాసనసభ ఎన్నికల్లో అందోల్ స్థానంనుంచి రెండోసారి పోటీచేసేందుకు సిట్టింగ్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌కు సిఎం కేసిఆర్ అవకాశం కల్పించడంతో చౌటకూరు సర్పంచ్ వీరమణి మొగులయ్య సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేను కలుసుకుని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చొకంపల్లి శివకుమార్, నాయకులు దర్శన్‌రెడ్డి, రాములు, శ్రీనివాస్, జాఫర్, ప్రభు లింగం తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌నగర్‌లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

రామచంద్రాపుం, ఆగస్టు 22, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలోని 5గుళ్ల పోచమ్మ తల్లి ఆలయం పరి సరాల్లో మంగళవారం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. కాలనీ వాసుల విన్నపంమేరకు కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించి మంగళవారం పూజా కార్యక్రమాలు నిర్వహించి ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. కాలనీలోని లైబ్రరీ నుంచి 5 గుళ్ల పోచమ్మ తల్లి ఆలయం వరకు గల రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్థంభాలతో ప్రజలు పడుతున్న పాట్లను పరిష్కరించేందుకు విద్యుత్ స్థంభాలను విద్యుత్ ఏఈ సంజీవ రావు సహకారంతో తొలగింపచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షులు పరమేష్‌యాదవ్, సీఎం మల్లేష్, మహేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, నందరెడ్డి, గడ్డం కుమార్, ఎల్వర్తి మల్లేశం, గంగు నాజరాజు, ఎర్ర దశరథ్, బంటు నర్సింహా, బంటు సత్యనారాయణ, యాదయ్య, మంగలి జగన్ పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి : డిఎం

నాగల్‌గిద్ద, ఆగస్టు 22, ప్రభాతవార్త: ఆర్టీసి ప్రజలకు అందిస్తున్న సేవ లను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఆర్టీసి డిపో మేనేజర్ మల్లేశయ్య సూచించారు. మండల పరిధిలోని ఊట్‌పల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించేందుకు రోడ్డును మేనేజర్ మల్లేశయ్య పరిశీలించారు. గ్రామం నుంచి 50 మంది విద్యార్థులు మోర్గి మోడల్ కళాశా లకు వెళుతుంటారని, బస్సు సౌకర్యం లేక వారు అవస్థలు పడుతున్నట్లు గ్రామస్థులు మల్లేశయ్య దృష్టికి తీసుకురాగా స్పందించిన ఆయన త్వరలోనే బస్సు సౌకర్యం కల్పిస్తామని హామి చేశారు. కార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షులు పండరి యాదవ్, కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, డిపో ఇంచార్జి పాండు, బాధ్యులు,నాయకులు రమేష్, భీమన్న, దేవారెడ్డి పాల్గొన్నారు.

అర్హులైన వారికీ ప్రభుత్వ పథకాలు అందించాలి

పెద్దశంకరంపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త: అర్హులైన వారందరికీ దళిత బంధు, గృహలోక్ష్మ, బీసీబంధు తదితర పథకాలను ప్రభుత్వం అందిం చాలని బీజేపీ మండల అధ్యక్షులు కోణం విఠల్ అన్నారు. మంగళవారం పెద్దశంకరంపేటలోని పార్టీకార్యాలయంలో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రవాస్ యోజనలో భాగంగా నారాయణఖేడ్ నియోజకవర్గంలో బసవ కళ్యాణ్ ఎమ్మెల్యే శరన్ షెల్గార్ పర్యటిస్తున్నారని, బుధవారం పెద్దశంకరంపేట బీజేపీ కార్యాలయంలో బూత్ స్థాయి కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహిస్తారని వివరిం చారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పలు కొత్త పథకాలను ప్రవేశపెడుతూ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు.

ఇంటి ప్రదేశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

శామీర్‌పేట ఆగస్టు22,ప్రభాతవార్త : దేశంలోని మొత్తం జనాభాలో సుమారు 20-30శాతం మంది కనీసం ఒక అలెర్జీతో బాధపడుతుండగా,వారిలో 15శాతం మంది ఆస్తమా సమస్యను ఎదుర్కొంటున్నారు.ప్రపంచవ్యాప్తంగా పుప్పొడితో అలెర్జీకి గురవుతుండగా పది అత్యంత సాధారణ అలెర్జీలలో ఇది ఒకటి మైక్రోస్కోప్ కింద కనిపించే వెంట్రుకల కుదుళ్లకు అతుక్కున్న పుప్పొడి కణాలు డైసన్‌లో ప్రధాన రీసెర్ట్ సైంటిస్ట జోవాన్ కాంగ్ ఇల్లా తెలిపారు.పుప్పొడి అలెర్జీ లక్షణాలను తగ్గించేందుకు ఇంటిలోని వివిధ ఉపరితలాలను సోఫాలు,ఇతర ప్రదేశాలపై ప్రత్యేక దృష్టి సారిం చడంతో తప్పించుకునేందుకు అవకాశం ఉంటుంది.ఇంటి గాలిలో పుప్పొడి ,అలెర్జీ కారకాలను తొలగించేందుకు ఎయిర్ ప్యూరిఫైయర్‌ను ఉపయోగించాలని డైసన్ సిఫార్సు చేస్తోందని వెల్లడించింది.

రైతుల భూములకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలి

-బైపాస్ రోడ్డును రద్దు చేయాలంటూ ఆర్డీఓకు వినతి

ఆర్డీఓకు వినతిపత్రం అందిస్తున్న రైతులు

కొడంగల్,అగష్టు 22ప్రభాతవార్త

కొడంగల్ పట్టణం నుంచి జాతీయ రహదారి పనులు చేపడుతున్న క్రమంలో బైపాస్ తీసుకోకుండా కొడంగల్ పట్టణం నుంచి వేసే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ రైతులు మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతు బైపాస్ రోడ్డు కారణంగా రైతులకు ఉన్న కాస్త భూమి రోడ్డులోకి వెళ్తే తమ జీవనాధారమే ఉన్న కాస్త భూమి కోల్పోవడం జరుగుతుందన్నారు. ఇందుకుగాను బైపాస్ రోడ్డుకు తమ భూమిలు ఇచ్చే ప్రసక్తే లేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మహబుబ్‌నగర్-చించోళీ జాతీయ రహదారిని బైపాస్

హ్యాట్రిక్ సాధించి మంత్రి కావాలి

-నాల్గోసారి అంజయ్యకు టికెట్ రావడం పట్ల హర్షం

నందిగామలో సంబరాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

నందిగామ ఆగస్టు22,ప్రభాతవార్త : షాద్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధిని కాంక్షించే ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్‌కు ఉద్యమనేత ,తెలంగాణ కారణజన్ముడు సిఎం కెసిఆర్ నాల్గోసారి టికెట్ కేటాయించడం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగినదని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,నందిగామ సర్పంచ్,జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జిల్లెల వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,ప్రముఖ న్యాయవాది మాడ్గుల విక్రంశర్మ,ప్రముఖ సామాజికవేత్త తాండ్ర గోపాల్ రెడ్డి,నందిగామ మాజీ సర్పంచ్ వంకాయల రాంరెడ్డి నందిగామ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నోముల పద్మారెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు. ఎళ్లవేళలా అందుబాటులో ఉండే మృదుస్వభావి ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్‌కు సిఎం కెసిఆర్ టికెట్ కేటాయించడం శుభప్రథమని పేర్కొన్నారు.ముచ్చటగా మూడోసారి గెలిచి మంత్రి కావడం ఖాయమని ,టికెట్ కేటాయించిన సిఎంకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేక్కొండ కుమార్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ చింపోటి కృష్ణా గౌడ్,నర్సప్ప గూడ సర్పంచ్ గొవింద్ అశోక్,డైరెక్టర్ రాంబాబు,భూపాల్, ఎంకిర్యాల యాదగిరి గౌడ్,శివ్వగల్ల రమేష్,సోమ లక్ష్మణ్,సయ్యద్ ఖాజ గ్రామస్థులు,బీఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

కంట తడిపెట్టిన ప్రతాప్ రెడ్డి వీరాభిమాని

నందిగామ ఆగస్టు22,ప్రభాతవార్త : ఆపదలో సాపదలో,కష్టాల్లో కన్నీళ్లో తనను నమ్ముకున్న వారికి తక్షణమే స్పందించే జనం గుండె చప్పుడు మాజీ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డికి బీఆర్ఎస్ టికెట్ ప్రకటించకపోవడం పట్ల నందిగామ మండలం తాటిగడ్డ తండాకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జెట్టావత్ లక్ష్మణ్ నాయక్ కంట తడిపెట్టారు.ప్రతాప్ రెడ్డి అంటేనే ప్రాణమిచ్చే అభిమానులు నియోజకవర్గంలో కోక్కోలలుగా ఉన్నారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.ఎది ఎమైన బీఆర్ఎస్ హైకమాండ్ ప్రకటనే శిరోదార్యమని పాటించే ప్రతాప్ రెడ్డి ఆదేశాలను సారం నడుచుకుంటామని పేర్కొన్నారు.

గిరిజన మహిళపై పోలీసుల చిత్రహింసలు అమానుషం

-దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

-కాంగ్రెస్ ఎస్టీసెల్ నాయకుడు సూక్యా నాయక్ డిమాండ్

నందిగామ ఆగస్టు22,ప్రభాతవార్త : 77వ స్వాతంత్ర్యం దినోత్సవం రోజున హైదరాబాద్‌లోని ఎల్.బి నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గిరిజన మహిళపై పోలీసులు ధర్ట్ డిగ్రి ఉపయోగించి చిత్రహింసలకు గురి చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నేత,మేకగూడ వార్డు మెంబర్ సూక్యానాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఒక మహిళా అని చూడకుండా పోలీసులు చేసిన నిర్వాహకాన్ని ఆదివాసి కాంగ్రెస్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు.ఆదివాసి గిరిజనులు మహిళపై దాడి జరిగిన ఎవరూ పట్టించుకోవడం లేదని,రాష్ట్రంలో రాక్షస రాజ్యం కొనసాగుతుందినడానికి ఈ మహిళకు జరిగిన అన్యాయమే ఉదాహరణ అని నిప్పులు చేరిగారు.యావత్ సమాజం సిగ్గుతో తలదించుకునేలా మణిపూర్ తరహాలో హైదరాబాద్ నడిబొడ్డున ఈ దారణం జరగడం అన్యాయమని ప్రశ్నించారు.

సుల్తాన్‌పల్లి వాసులకు బిసి బంధు చెక్కుల పంపిణీ

శంషాబాద్ ఆగస్టు22,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిసి బంధు పథకం ద్వారా శంషాబాద్ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సుల్తాన్‌పల్లి సర్పంచ్ దండు ఇస్తారి అన్నారు.సుల్తాన్ పల్లి గ్రామానికి చెందిన చాకలి విజయలక్ష్మి,చాకలి యాదయ్య,కుమ్మరి నర్సింహా,చాకలి ఈశ్వరమ్మ, మంగలి మహేష్,మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దండు ఇస్తారి ఆధ్వర్యంలో బిసి బంధు చెక్కులు ఇప్పించారు.కార్యక్రమంలో ఎంపిపి జయమ్మ శ్రీనివాస్ ,జడ్పిటిసి నీరటి తన్విరాజు, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి,గ్రామస్థులు,వార్డు సభ్యుడు చంద్రశేఖర్, గ్రామ నాయకులు ప్రభాకర్ గౌడ్,మల్లిఖార్జున్,బలవంత్ రెడ్డి, సిద్దిక్, అర్చిత్,శివగౌడ్,ఈశ్వర్,చాకలి కృష్ణ,చాకలి సత్తయ్య, పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి

మట్టి రోడ్డు వేయిస్తున్న సర్పంచ్

షాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త : గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు పెద్దవేడు సర్పంచ్ గౌండ్ల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మంగళవారం గ్రామం నుండి రైతుల పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు కలగకుండా సొంత ఖర్చులతో మట్టి రోడ్డును వేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, గ్రామస్థులు సూర్యకాంత్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, లక్ష్మయ్యగౌడ్, వెంకటస్వామిగౌడ్, మహేందర్, నర్సింలు, కృష్ణగౌడ్ తదితరులు ఉన్నారు.

ఇబ్రహీంపట్నం,ప్రభాతవార్త:
ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మూడు సార్లు విజయం సాధించి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నాలుగవ సారి పోటీ చేసేందుకు అవకాశం లభించినందుకు మంగళవారం ఇబ్రహీంపట్నం క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వరకంగా కలిసి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్ళ మహేష్ గౌడ్, లయన్స్ క్లబ్ 320సి కార్యదర్శి కె.వి రమేష్ రాజులు శుభాకాంక్షలు తెలియజేశారు.

మలిశెట్టిగూడలో రగులుతున్న భూ వివాదం

- రియాల్టర్లు , గ్రామస్తుల మధ్య ఘర్షణ
- అధికార పార్టీ నాయకుడు కబ్జా చేయాడానికి ప్రయత్నిస్తున్నారంటూ ఆరోపిస్తున్న రియాల్టర్లు
- భూమి తమకే దక్కాలంటున్న గ్రామస్తులు
- చట్ట ప్రకారం కొనుగోలు చేశానంటున్న రియాల్టర్లు
- పోలీసులు,రెవెన్యూ అధికారులు సైతం స్పందిచడంలేదని ఆవేదన

అడ్డుకుంటున్న గ్రామస్తులు

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త: ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని మటిశెట్టిగూడ గ్రామ రెవెన్యూ పరిధిలో భూ వివాదం రగులుతుంది.భూమి తమదంటే తమదని గ్రామస్తులు,రియాల్టర్లు ఘర్షణలకు దిగుతున్నారు.ఓఆర్సీ ద్వార కొనుగోలు చేశామని రియాల్టర్లు,ఎండ్ల తరబడి అనుభవిస్తున్నామని గ్రామస్తులు చెబుతున్నారు.కాగ భూమికి కబ్జాకు వచ్చిన వారసులను గ్రామస్తులు అడ్డుకున్నారు.వివరాలు ఇలా ఉన్నాయి..మలిశెట్టిగూడ సర్వే నెం.4 లో 233 ఏకరాల భూమి ఉంది.ఈ భూమిలో చాల మంది పట్టాదారులున్నారు.ఇందులో కొంత భూమి 2008లో కైసరుద్ధిన్ ఖాన్ అనే పట్టాదారునిది.కాగా 1954 నుండి 2016 వరకు పట్టా దారునిగా ఉన్నట్లు పేర్కొంటున్నారు.ఓఆర్సి ద్వార తన వారసుడు రఫియుద్దిన్ ఖాన్ 1999లో పాస్ బుక్ నెం 379580,ఖాతా నెం 2069 గా పట్టా పొందినట్లు చెబుతున్నారు. 2008 లో రఫియుద్ధిన్ ఖాన్ నుండి జి.సైదయ్య డాక్యుమెంట్ నెం 2384/2008, 3.25 ఏకరాలు,గాలి వేణుగోపాల్ 2383/2008లో 3.25 ఎకరాలు కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు.కాగా ఈ భూమి పై గతంలో కోర్టులో కేసు కూడ నడిచినట్లు ఇరు వర్గాలు చెబుతున్నారు.. తమ భూమిని ఒకరు అధికార పార్టీనేత, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నిరని ఆరోపిస్తున్నారు.భూమిలో అనుమతులు లేకుండ నిర్మిణాన్ని సైతం చేపట్టారు. కొనుగోలు దారులు పోలీసులకు,మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.పలు మార్లు రిజిస్ట్రేషన్ డిక్యుమెంట్ల ద్వార పాసుపుస్తకాలు పోందేందుకు దఖాస్తులు చేసుకున్న రాజకీయ పలుకుబడితో పలువురు నాయకులు,గ్రామస్తులు అడ్డుకుంటున్నారు.చట్ట ప్రకాం ఈ భూమిపై సర్వ హక్కులు తమవేనని కోనుగోలు దారులు అంటున్నారు.రాజకీయ పలుకుబడితోనే తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పట్టాదారు రఫియుద్దిన్ ఖాన్, కొనుగోలు దారులు సైదయ్య,వేణుగోపాల్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కాగ సంవత్సరాల తరబడి ఈ భూమిపై మేకలను,పశువులను వేపుకుంటూ జీవనం సాగిస్తున్నామని తమ కే చెందాలని గ్రామస్తులు అంటున్నారు.అతేకాకుండ ఈ భూమిలోనే స్మశానవాటిక కూడ ఏర్పాటు చేసుకున్నట్లు చెబుతున్నారు.కొంత మంది ఓఆర్సిలు సృష్టంచి పట్టా పాసుపుస్తకాలు పోందాలని చూస్తే వాటిని 2009లో వాళ్ల ఓఆర్సిని రద్ధు చేయించినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు.ఈ భూ వివాదంలో గ్రామస్తులు,రియాల్టర్ల మధ్య ఆధిపత్య పోరు రగులుతుంది.రెవెన్యూ అధికారులు,పోలీసులు ఈ భూమి ఎవరిదన్నది తేల్చకపోతే ఇరు వర్గాల మధ్య తీవ్ర ఘర్శణలు జరిగే అవకాశాలు లేకపోలేవు.ఇందులో భాగంగానే కొనుగోలు దారులు ఈ భూమిపైకి వచ్చే క్రమంలో తమ వద్ద ఉన్న రికార్డులను మంగళవారం మీడియాకు చూపారు.కొంత మంది తమపై ఓఆర్సిని సవాల్ చేస్తూ ఆర్డిఓలో ఫిర్యాదు చేస్తే 2009లో ముస్లీం వారసులుగా చెప్పుకుంటున్న వారి ఓఆర్సిని రద్ధు చేయియించినట్లు పేర్కొంటున్నారు.కాంగ్రెస్ నాయకులు పాండాల శంకయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు అడ్డుకున్నారు.

సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తాం : వివేక్ వెంకటస్వామి

కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామి

యాచారం, ఆగస్టు 22 ప్రభాతవార్త
వంశీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్‌లో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని పెద్దపల్లి మాజీ ఎంపి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి, ఫౌండేషన్ ప్రతినిధి వంశీలు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 100 బెంచీలతో పాటు చిరు వ్యాపారులకు 28 తోపుడు బండ్లను ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్‌లో ఫౌండేషన్ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపిపి కొప్పు సుకన్య భాష, సర్పంచ్ శ్రీధర్‌రెడ్డిలు మాట్లాడుతూ తమ విన్నపాన్ని మన్నించి పాఠశాలకు, గ్రామంలోని చిరు వ్యాపారులకు సహాయ సహకారాలు అందజేసినందుకు గాను వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి నర్సింహారెడ్డి, లచ్చిరెడ్డి, మర్రిపల్లి అంజయ్యయాదవ్, తాండ్ర రవీందర్, నాగిని యాదయ్య, ముంత జంగన్న, గోగికర్ రమేష్, రాయకంటి విజయ్‌కుమార్, గొల్లపల్లి శ్రీధర్‌గౌడ్, నారిమల్ల రమేష్, మస్కు అబ్బయ్య, పగడాల శ్రీశైలం, పల్లపు నరేష్, హరికృష్ణ, పెరుమాళ్ల విక్రమ్, భూతరాజు నాగరాజు, దయాకర్, గణేష్ నాయక్, శ్రీనాథ్, మెహిందికర్ సురేష్, పార సంజీవ, శ్రీకాంత్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, చిరు వ్యాపారులు, పార్టీ కార్యకర్తలు, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

రియల్ వ్యాపారులంతా డెయిరీ వైపు చూపు

-యాచారం మండలంలో అధికంగా ఏర్పాటు

షెడ్‌లో పశుపోషణ దృశ్యం

యాచారం, ఆగస్టు 22 ప్రభాతవార్త
రియల్ ఎస్టేట్ వ్యాపారం అనిశ్చితిగా ఉండడంతో హైద్రాబాద్‌కు సమీపంలో ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో రియల్ వ్యాపారం అంతా డెయిరీ వైపు మొగ్గు చూపుతున్నారు. సకాలంలో వర్షాలు పడడంతో నీటి సమస్య లేకపోవడంతో డెయిరీ మెరుగైన లాభం ఉంటుందని గ్రహించిన రియల్ వ్యాపారులు నూతనంగా ఎంతో మంది డెయిరీ ఫామ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. పాల ధర గణనీయంగా పెరుగుతుండడంతో ఒక్కడుగు ముందుకేసి డెయిరీ నిర్మాణానికి శంఖుస్థాపనలు చేస్తున్నారు. డెయిరీ రైతుల విశ్లేషణ ప్రకారం రియల్ వ్యాపారంలో ఉన్నంత లాభాలు, ఆదాయ వనరులు డెయిరీలో ఉండవని ముందస్తుగా ఆలోచన చేయాలని సూచనలు చేస్తున్నారు. వ్యవసాయ ఫామ్‌లో ఉత్పత్తులు, డెయిరీ వ్యాపారం పూర్తిగా ప్రకృతి అతివృష్టి, అనావృష్టిపై ఆధారపడి ఉంటుందని వాటిని అంచనా వేసుకుని వ్యాపారం చేయాల్సి ఉంటుందని భావిస్తున్నారు. డెయిరీ ఏర్పాటు పనులలో స్థానికులు పనిచేయడానికి ఇష్టపడకపోవడం, పూర్తిగా ఇతర రాష్ట్రాల వారిపైనే ఆధారపడి ఉండడంతో అప్పుడప్పుడు రైతుకు లేబర్ కొరత ఏర్పడి చిక్కుల్లో పడిన రోజులు ఉన్నాయని, వారికి ప్రత్యామ్నాయంగా స్థానికులకు వాటిపై అవగాహన కల్పించి ఉపాధి కల్పన కోసం కృషి చేస్తే ఎంతో బాగుంటుందంటున్నారు.

మెడికల్ కాలేజీ ఏర్పాటుకు స్థల పరిశీలన

కందుకూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త: కందుకూరు మండలం మీర్ఖాన్‌పేట రెవెన్యూ పరిదిలో ఏర్పాటు చేయ తలపెట్టిన ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటుకు రెవెన్యూ అధికారులు స్థల పరిశీలన చేశారు. మంగళవారం కందుకూరు ఆర్డీఓ సూరజ్‌కుమార్ సర్వేసిబ్బందితో కలిసి వెల్లి మీర్ఖాన్‌పేట గ్రామ పరిదిలోని సర్వేనెంబర్ 112 లొని పెద్దమ్మగుడి సమీపంలో టిఎస్ఐఐసి వారు భూసేకరణ చేసిన స్తలంలో 20 ఎకరాల భూమిని మెడికల్ కాలేజికి ఇవ్వడానికి సమ్మతించినందున అట్టి స్థలాన్ని ఉన్నతాధికారుల అదేశాల ప్రకారం ఆర్డీఓ పరిశీలించారు. త్వరలో అట్టిస్తలం హద్దులను నిర్ణయించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ విషయమై బేగరికంచ సర్పంచ్ డిల్లి సరళమ్మపాండు మాట్లాడుతు ఈ ప్రాంతానికి మంత్రి సబితాఇంద్రారెడ్డి చొరవతో మెడికల్ కాలేజీరావడం ఈ ప్రాతానికిగొప్ప వరం లాంటిదన్నారు. ఈ ప్రాంతం లోని భూమలు ఫార్మాసిటి ఏర్పాటు కోసం టిఎస్ఐఐసివారు భూసేకరణ జరిపితే ప్రజలు అందోళన చెండారని కాని నేడు ఈ ప్రాంతానికి పరిశ్రమలు వస్తున్నాయని మెడికల్ కాలేజీ 450 పడకల అసుపత్రి వస్తుందని దానికోసం మంగళవారం ఆర్డీఓ స్తలపరిశీలన చేయడం జరిగిందన్నారు.ఈ ప్రాంతం లో అమేజాన్ కంపినీఏర్పాటు అయ్యిందని ఈ ప్రాంతంలోనే ఫార్మా భూనిర్వాసితులకు 600 వందలఎకరాలలో హెచ్చెండిఎ నిబందనల ప్రకారం వెంచర్ అభివృద్ధి చేస్తున్నారని త్వరలో లబ్దిదారులకు పంపినీచేసి అన్ని వసతులతో సౌకర్యాలు కల్పించడం జరుగుతుదని అధికారులు పేర్కొన్నారని సర్పంచ్ తెలిపారు.అభివృద్ధిలో దూసుకు పోతుందని సర్పంచ్ సరళమ్మపాండు అనందం వ్యక్తం చేశారు. కాలేజి ఏర్పాటు కావడం అనందకరమని మంత్రి సబితారెడ్డికి ఈ ప్రాంత ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీవారిని దర్శించుకున్న మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్

కొడంగల్,ఆగష్టు 22ప్రభాతవార్త
తిరుమల తిరుపతి శ్రీవేంకటేశ్వర స్వామివారిని కొడంగల్ మార్కెట్ కమిటీ వైస్‌చెర్మేన్ ఆర్.వాణీశ్రీయాదవ్,మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్ దంపతులు మంగళవారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బీఆర్ఎస్ పార్టీ నుంచి కొడంగల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండవ సారి పట్నం నరేందర్‌రెడ్డికి అధిష్టానం ప్రకటించడంతో శ్రీవారిని దర్శించుకున్నట్లు తెలిపారు.

శ్రీవారిని దర్శించుకున్న మార్కెట్ కమిటీ వైస్‌చెర్మేన్ దంపతులు

వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: మల్‌రెడ్డి రంగారెడ్డి

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న మల్‌రెడ్డి రంగారెడ్డి

యాచారం, ఆగస్టు 22 ప్రభాతవార్త
గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాల్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇషా హాస్పిటల్ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ పడకంటి కవిత శేఖర్ సహకారంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రైవేట్ ఆసుపత్రులు ఇబ్బందులు లేకుండా వైద్యం చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్‌రెడ్డి, టిపిసిసి ప్రచార కమిటీ మెంబర్ కొత్త కర్మ శివకుమార్, మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు, జ్యోతి శ్రీనివాస్‌నాయక్, వైస్ ఎంపిపి కె. శ్రీనివాసరెడ్డి, మంథన్‌గౌరెల్లి ఎంపిటిసి కొర్ర జ్యోతి అరవింద్ నాయక్, సర్పంచ్‌లు లిక్కి రాజిరెడ్డి, లిక్కి సరిత పాండురంగారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి గజ్జె రామకృష్ణ యాదవ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నాయిని సుదర్శన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కొత్తపల్లి నారాయణరెడ్డి, చిన్నోళ్ల జహంగీర్, బిల్లి లింగయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గులాం అక్బర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల సంపత్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోటే శ్రీశైలం, అమృత సాగర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, రాజు, దెంది రామనాథ్‌రెడ్డి, గొట్టం మహేష్ పాల్గొన్నారు.

ముదిరాజుల పట్ల చిన్న చూపు చూస్తున్న కెసిఆర్

-ముదిరాజ్ సంఘం హెచ్చరిక

మాట్లాడుతున్న ముదిరాజ్ సంఘం నాయకులు

కొత్తూర్, ఆగస్టు 22. ప్రభాతవార్త : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ముదిరాజ్ కులస్థులు సరైన గుణపాఠం చెప్తారని వీరమోని దేవేందర్‌ముదిరాజ్ తెలిపారు. బీఆర్ఎస్ తరపున ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే జాబితా ముదిరాజ సామాజికవర్గానికి చోటు కల్పించకపోవడం బాధాకరమని, ముదిరాజుల కులస్థులను అవమానపరిచారని మండిపడ్డారు. కొత్తూర్ పురపాలికలో వీరమోని దేవేందర్‌ముదిరాజ్, ముదిరాజ్‌ల కులస్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.... రాష్ట్రంలో ముదిరాజ్‌లు 60లక్షలపైగా ఉన్నారని, ప్రతి గ్రామంలో ముదిరాజ్ కులస్తులు ఉన్నారని, కానీ కేసీఆర్ మా కులం పట్ల చిన్నచూపు చూస్తున్నారని ఆవేధన వ్యక్తం తెలిపారు. ఓట్ల కోసం మమ్మల్ని వాడుకుని సీట్లు మాత్రం ఇవ్వకపోవడం దారుణమన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రచారానికి వచ్చే నాయకులను అడ్డుకుంటామని ముదిరాజుల కులసంఘాలు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కుడుముడ బాలరాజ్, నరసింహా, శ్రవణ్‌ముదిరాజ్, శివకుమార్‌ముదిరాజ్, మహేందర్‌ముదిరాజ్, సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

తలకొండపల్లిలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు ఘన స్వాగతం

తలకొండపల్లి ఆగస్టు22,ప్రభాతవార్త:
తలకొండపల్లి మండల కేంద్రంలోని దొంగరోడ్డు సమీపంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు బిఆర్ఎస్ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.అనంతరం ర్యాలీతో తలకొండపల్లి మండల కేంద్రాన్ని చేరుకుని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పులమాలవేసి నివాళులర్పించారు.అనంతరం మండలంలోని బిఆర్ఎస్ కార్యకర్తలు జైపాల్ యాదవ్‌ను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కార్యకర్తల పట్టుదల కృషితో రాష్ట్రంలో మూడోసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్ గెలవబోతున్నాడని కల్వకుర్తి నియోజకవర్గంలో మళ్లీ తను గెలవబోతున్నట్లు ఆయన తెలిపారు.కార్యకర్తలు అందరూ పట్టుదలతో కెసిఆర్ పెట్టిన సంక్షేమ పథకాలను మళ్లీ కొనసాగించాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్,రైతు కమిటీ అధ్యక్షుడు నరిసంహ,జిల్లా కో ఆప్షన్ సభ్యులు ముజీబుర్ రహేమాన్,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్,విజయ్ కుమార్,నూకం శేఖర్,స్వామి మల్లేష్,అంజయ్య,దస్తగిరి ,సర్పంచ్‌లు జోలం జయమ్మ వెంకటయ్య,చంద్రయ్య,రమేష్ సజ్జు భాష మధు, మల్లేష్,అంజి,సత్యనారాయణ గౌడ్,జనార్ధన్ రెడ్డి బాల కుమార్ వెంకటయ్య,జగన్ రెడ్డి,ఆయా గ్రామాల కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు పేదలకే చెందాలి

-ఎన్కేపల్లి గ్రామస్తుల డిమాండ్.. తహసీల్దార్‌కు వినతి

మొయినాబాద్, ఆగస్టు: ప్రభాతవార్త :
ప్రభుత్వ భూముల స్థలాలు ఇళ్ళు లేని పేదలకే చెందాలని, ఇళ్ళులేని పేదలకు ప్రభుత్వ భూముల్లో ఇండ్ల పట్టాలు ఇవ్వాలని ఎన్కేపల్లి మాజి ఎంపీటీసి, డప్పు ఆనంద్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం గ్రామస్థులంతా మొయినాబాద్ మండల తహశిల్దార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు ఇండ్లు లేని పేదలకు ఇళ్ళు కట్టుకోవడానికి పట్టాలు ఇవ్వలేదని, మొయినాబాద్ మండలంలోని ఎన్కేపల్లి గ్రామంలో 75 శాతం మందికి ఇండ్ల జాగలు అవసరమున్నాయని, వెంటనే ప్రభుత్వం చోరవ తీసుకోని ఎన్కేపల్లి గ్రామంలోని సర్వేనెం, 180 లో గల 96 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని వాటిలో ప్రభుత్వం పేదలకు ఇండ్ల పట్టాలు పంపిణి చేయాలన్నారు, గ్రామంలో నగరానికి చెందిన ఎంతో మంది వ్యక్తులు ఫామ్ హౌస్‌ల పేరుతో ప్రభుత్వ భూమిని కబ్జాలు చేస్తున్నారన్నారు, వెంటనే గ్రామంలోని పేదలకు ఇండ్ల పట్టాలు మంజూరుచేసి వారికి పట్టాలు ఇవ్వాలని వారు వినతి పత్రంలో కోరారు, మా గ్రామంలోని ఇండ్ల పట్టాల కోసం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను మరియు ప్రభుత్వ పెద్దలను కలిసి మా గోడు చెప్పు కుంటామన్నారు, గ్రామంలోని ప్రతి ఇంట్లో చిన్నగా ఉన్న కుటుంబాలు పెద్ద కుటుంబాలుగా మారి ఇండ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, ఈ విషయం పట్ల జిల్లా కలెక్టర్ కు వినితి పత్రాన్ని అందజేస్తామని వారు అన్నారు.

ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

-ఏమిరెడ్డి పాండురంగారెడ్డి

తలకొండపల్లి ఆగస్టు22,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ ఉన్నత పాఠశాల ఆవరణలో లయన్స్ క్లబ్ ఆమనగల్ ఆధ్వర్యంలో కి.శే భారతమ్మ మాధవరెడ్డిల జ్ఞాపకార్థం వారి కుమారులు ఏమిరెడ్డి పాండురంగారెడ్డి,వెంకటేశ్వర రెడ్డిలు ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరం విజయవంతమైంది.ఈ శిబిరాన్ని సర్పంచ్ దాసరి కిష్టమ్మతో కలిసి ఏమిరెడ్డి పాండురంగారెడ్డి వెంకటేశ్వర రెడ్డిలు ప్రారంభించారు.అనంతరం పాండురంగారెడ్డి మాట్లాడుతూ...గ్రామీణ స్థాయి వైద్య సేవలు అందిస్తున్న లయన్స్ క్లబ్‌ను అభినందించారు.మెగా వైద్య శిబిరంలో 612 మందికి జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజ

ట్రాన్స్‌ఫార్మర్ కావాలంటే రూ.2లక్షల ఇవ్వాల్సిందే ?

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు

-కరెంటు ఎఇపై మండల సభ్యుల ఆగ్రహం

-పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసుకుందాం సహకరించండి

-మండల సమావేశంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

తలకొండపల్లి ఆగస్టు22,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండలంలోని రైతులకు కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్ కావాలంటే 2లక్షల రూపాయలు అదనంగా చెల్లించవలిసిందేనని విద్యుత్ అధికారులు మొండికేస్తున్నట్లు పలువురు సభ్యులు కరెంటు ఎఈ కటారియపై తిరుగ బడ్డారు. మంగళవారం తలకొండపల్లి మండల కేంద్రంలోని మండల పరిష త్ కార్యాలయంలో ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ అధ్యక్షతన మం డల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి కల్వకుర్తి ఎమ్మె ల్యే గుర్క జైపాల్ యాదవ్ ,జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ముఖ్యఅతిథులుగా హాజరైనారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కరెంటు ఎఈ కటారి య్య తన నివేదిక చదువుతుండగా ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్, సర్పంచ్‌లు రమేష్ యాదవ్,కుమార్‌తో పాటు ఎంపిటిసిలు జోగు రమేష్, అంబాజీ అడ్డు తగిలి మండలంలో కరెంటు అధికారులు అదనపు ట్రాన్స్ పార్మర్ కోసం డిడిలు కట్టిన అదనంగా 1లక్ష 50వేల రూపాయల నుంచి 2లక్షల రూపాయల వరకు వసూలు చేస్తున్నారని అదనపు డబ్బులు ఇవ్వని వారికి ట్రాన్స్‌ఫార్మర్ బిగించటం లేదని ఆరోపించారు.సింగిల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి మాట్లాడారు...తలకొండపల్లికి ప్రక్కన గల కేశంపేట్ మండ లంలో కరెంటు నిరాంతరంగా ఉంటుందని,మన తలకొండపల్లి మండలం లో ఎప్పుడు వస్తుందో, పోయిందో తెలియదని వాపోయారు.కరెంటు అధికా రులకు ఫోన్‌లో సంప్రదించిన స్పందన లేదని,అధికారులు,ఏమాత్రం పట్టిం చుకోవడం లేదని ఆయన అన్నారు.ఎఈ మాట్లాడుతూ..సరిదిద్దాతనని తెలి పిన సభ్యులు వినలేదు. వెంకట్రావు పేట,చంద్రదన గ్రామాలలో కరెంటు బిల్లులు చెల్లించలేదని సర్పంచ్‌లు,ఎంపిటిసిలపై కేసులు నమోదు చేయించా రని ఎఈని నిలదిశారు.తమకు తెలియకుండా విజిలెన్స్ అధికారులు చేశా రని తెలుపగా వెంటనే విజిలెన్స్ అధికారులతో మాట్లాడి కేసులు ఎత్తివేయి స్తా అని తెలిపారు. కరెంటు అధికారులు వేయ్యిల రూపాయలు జీతాలు తీసుకుంటు మళ్లీ లంచాలు ఇవ్వనిదే పనిచేయటం లేదని సభ్యులందరూ వారిపై చర్యలు తీసుకోవాలని ఆగ్రహించారు.వెంటనే కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కరెంటు సిఎండి ప్రభాకర్‌లతో ఫోన్‌లో మాట్లాడి కరెంట్ గురించి చర్చించి సమస్యలు లేకుండా చూడాలని కోరగా అందుకు సమ్మతిం చి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు హామీ ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ...కల్వకుర్తి నియోజకవర్గంలో అన్ని గ్రామాల లో అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఆయన అన్నారు.తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్‌తో కలిసి గతంలో ఎన్నో సంవత్సరాలుగా పనిచేశామని మళ్లీ అందరం కలిసి మండలం అభివృద్ధికి పార్టీలకు అతితం గా అభివృద్ధికి పెద్దపీట వేస్తామని అన్నారు.ఇటివల సిఎం కెసిఆర్ కల్వకుర్తి నియోజకవర్గానికి అదనంగా 100కోట్ల రూపాయలు నిధులు ఇచ్చాన వాటి లో మిగిలిపోయిన పనులు మరియు ఎస్సీ తండాలలో 62 కోట్ల బిటి రోడ్లు మంజూరి చేశామని మళ్లీ అదనంగా 50 కోట్ల రూపాయలు తీసుకోచ్చేందు కు ప్రయత్నిస్తానని ఆయన అన్నారు.తలకొండపల్లి మండలంలో అదనంగా సంగాయిపల్లి, రామకృష్ణాపూర్,కర్కుస్ తండాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని పడకల్ గెటు నుండి చిలుపల్లి వరకు రోడ్డుని బిటి డబుల్ రోడ్డుగా నిర్మించాలని పడకల్‌లో పశువుల ఆసుపత్రి భవనం ,చంద్ర ధన ,చుక్కాపూర్,పడకల్ గ్రామాలో పశువైద్య సబ్ కార్యాలయాలు ఏర్పా టు చేయాలని ఎంపిటిసి రమేష్,సుధాకర్ రెడ్డి,వందన శ్రీనివాస్‌లు తెలిపా రు.కల్వకుర్తి నియోజకవర్గంలో సర్పంచ్‌లకు మిగిలిన బిల్లులు ఇప్పించాలని తలకొండపల్లి ప్లాట్లు ఇప్పించి అందరికి ఇండ్లు మంజూరీ చేయాలని జడ్పిటి సి వెంకటేష్ కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్,ఎంపిపి తిర్మణి నిర్మల శ్రీశైలం గౌడ్,ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,సింగిల్ విండో చైర్మ న్ గట్ల కేశవరెడ్డి,జిల్లా కో ఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహేమాన్,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపిడివో,డిప్యూటి తహసీల్దార్ సంతోష్, ఎం పిటిసిలు జోగు రమేష్,సుధాకర్ రెడ్డి,అంబాజీ,సోని సర్పంచ్‌లు చంద్రయ్య, లలిత జ్యోతయ్య,కుమార్ రమేష్ యాదవ్,ఎల్లమ్మ తిరుపతి,శ్యాంసుందర్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్,రేమేష్,తదితరులు ఉన్నారు.

మంత్రి మల్లారెడ్డిని సన్మానించిన మేడ్చల్ నేతలు

మంత్రి మల్లారెడ్డిని సన్మానించిన మేడ్చల్ బిఆర్ఎస్ నేతలు

మేడ్చల్, ఆగస్టు 22, ప్రభాతవార్త ః

మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి ఎంపికైన మంత్రి మల్లారెడ్డిని కలిసి మేడ్చల్ నేతలు సన్మానించారు. మేడ్చల్ మండల బిఆర్ఎస్ నాయకులు మంగళవారం బోయిన్‌పల్లిలో మంత్రి నివాసానికి తరళివెళ్లి ఆయన కు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబందు అధ్యక్షుడు నందరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, వైస్ ఎంపిపి వెంకటేష్, సర్పంచ్ బాబు యాదవ్, ఎంపిటికి కుమార్, పిఎసిఎస్ చైర్మన్ రణదీప్‌రెడ్డి, సురేష్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, ఉప సర్పంచ్ పెంటమ్మ, నాయ కులు శ్రీనివాస్‌రెడ్డి, రాజమల్లారెడ్డి, జగన్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్ రాజు, సుదర్శన్, హరత్‌రెడ్డి, శంకర్, శ్రీకాంత్‌రెడ్డి, రామకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖ ర్, వెంకటేష్, సంహాలు యాదవ్, బాబు యాదవ్ తదతరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయడమే శుభప్రద్ పటేల్ చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యం

-ఎన్ఎస్‌పి ట్రస్ట్ కార్యదర్శి భానుప్రసాద్

విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

పెద్దేముల్, ఆగస్టు 22, ప్రభాతవార్త:

తాండూరు ప్రజలకు సేవ చేయడమే శుభప్రద్‌పటేల్ ట్రస్ట్ లక్ష్యమని ఆ ట్రస్ట్ కార్యదర్శి భానుప్రసాద్ అన్నారు.మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎన్ఎస్‌పి ట్రస్ట్ ద్వారా నోటు పుస్తకాలు అంద జేశారు. ఈ సందర్భంగా భానుప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్య లు శుభప్రద్‌పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి యేటా నోటు పుస్తకాల పంపిణీ మాదిరిగా తమ వంతు సహకారంగా ప్రస్తుత సంవత్సరము కూడా విద్యార్థులకు అందజేస్తున్నామని అన్నారు. తాండూరు ప్రజలకు సేవ చేయడమే ట్రస్ట్ లక్ష్యమని. సమాజసేవకు తమ వంతు సహకారం అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, యువసేన సభ్యులు ఇందూరు కుర్వ బాలు, అన్వర్, గయాజ్, విజయ్, నరేష్‌గౌడ్.సాయికుమార్, చందు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారికే గృహలక్ష్మి ఇండ్లు : ఎంపిడిఓ లక్ష్మప్ప

మదనంతాపూర్‌లో గృహలక్ష్మి ఇండ్ల విచారణ చేపడుతున్న ఎంపిడిఓ

పెద్దేముల్, ఆగస్టు 22, ప్రభాతవార్త:

నిజమైన అర్హులైన వారికే గృహలక్ష్మి ఇండ్లు మంజూరు అవుతాయని యంపిడిఓ లక్ష్మప్ప అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండలంలోని మదనంతాపూర్‌లో గృహలక్ష్మి ఇండ్ల విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా యంపిడిఓ లక్ష్మప్ప మాట్లాడుతూ గృహలక్ష్మి ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్న వారు స్వంత స్థలం కలిగియుండాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇళ్ళు నిర్మించుకున్న వారికి విడతల వారిగా డబ్బులను వారి ఖాతాలలో జమచేయడం జరుగుతుంద ని అన్నారు. ఆయా గ్రామాలలో గృహలక్ష్మి ఇండ్ల విచారణ పారదర్శకంగా చేప డుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామి ఏపిఓ లక్ష్మిదేవి, టిఏ విజయ్, మంబాపూర్ ఫీల్డ్ అసిస్టెంట్ చెక్క ఆనందం తదితరులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

కోట్‌పల్లి, ఆగస్టు 22,ప్రభాతవార్త; కోట్‌పల్లి మండల మండలపరిధిలోని బార్వా ద్ గ్రామంలో బుధవారం నాడు ఉదయం ఎనిమిది గంటలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీ ఎన్నిక ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్‌నాయక్ తెలిపారు. ఈకార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, సకా లంలో హజరై విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు,

ఎమ్మెల్యే ఆనంద్‌కు అవకాశం కల్పించడంతో మండల నాయకుల హర్షం

కోట్‌పల్లి, ఆగస్టు 22,ప్రభాతవార్త;

కోట్‌పల్లి మండల కేంద్రంలోని మంగళవారం నాడు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల సంబరాలు మునిగి తేలారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్ మాట్లాడు తూ. వికారాబాద్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ టికెట్‌ను రెండోసారి ఎమ్మెల్యే మెతుకు అనంద్‌కు తిరిగి పోటీ చేసే అవకాశం కల్పించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదములు అన్నారు. వికారా బాద్ ఎమ్మెల్యే మెతుకు అనంద్ భారీ మెజార్టీతో గెలిపోందడం ఖాయమ న్నారు.అనంతరం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ టపాకా యాలు,పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తిరుగులేని నాయకుడు పైలెట్ రోహిత్‌రెడ్డి

-ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి కార్యకర్తల అభినందనల వెల్లువ

-మాజీ వైస్ ఎంపిపి గోపాల్‌రెడ్డి

పెద్దేముల్, ఆగస్టు 22, ప్రభాతవార్త:

బిఆర్ఎస్‌పార్టీలో తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తిరుగులేని నాయకుడని మాజీ వైస్ యంపిపి రుద్రారం పి.గోపాల్‌రెడ్డి అన్నారు. తాండూరు అసెంబ్లి స్థా నానికి బిఆర్ఎస్ తరపున పోటి చేసేందుకు సిఎం కేసిఆర్ రోహిత్‌రెడ్డి పేరు ఖరారు చేయడంతో మంగళవారం హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో రోహి త్‌రెడ్డి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పి.గో పాల్‌రెడ్డి మాట్లాడుతూ..అందరికి అందుబాటులో ఉంటు ఎల్లప్పుడు అభివృద్ధి కోసం పరితపించే గొప్ప వ్యక్తి రోహిత్‌రెడ్డి అని కొనియాడారు. తాండూరు ప్రజల ఆశీస్సులతో రెండవసారి కూడా రోహిత్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధి స్తారని ధీమా వ్యక్తంచేశారు. ప్రతిపక్షాలు ఎన్ని ఆరోపణలు చేసిన మౌనమే ఆయ న సమాదానమని, ఆ మంచితనమే ఆయనకు శ్రీరామరక్షగా మారిందని అన్నా రు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి అభినందనలు తెలిపిన వారిలో మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి, మాజీ ప్రధానకార్యదర్శి పొట్టిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు రుక్మాపూర్ రమేష్,ముజీబ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు శ్రావన్, పాండు నాయక్,మోహన్‌రెడ్డి,యువనాయకులు సంగమే శ్వర్, శేఖర్, వెంకట్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేకు అభినందనలు తెలుపుతున్న పి.గోపాల్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీ విజయానికి సమష్టిగా కృషి చేయాలి

-టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్

సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్

కొడంగల్,అగష్టు 22ప్రభాతవార్త

కొడంగల్ నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి సమిష్టిగా కృషి చేయాలని టీపీసీసీ సోషల్ మీడి యా కోఆర్డినేటర్ నవీన్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నం దారం ప్రశాంత్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణం రాజులు అన్నారు.మంగళవారం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి స్వగృహంలో కొడంగల్ నియోజకవర్గంలో సోషల్ మీడియా ముఖ్య కార్యకర్తల సమన్వయ సమావేశం నిర్వహించా రు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాబోయే ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు సిద్దంగా ఉండాలన్నారు.పార్టీ ఇచ్చే ఆదేశాలను కింది స్థా యి వరకూ తీసుకువెళ్ళాలని పేర్కొన్నారు.సోషల్ మీడియా నేటి రాజకీయాల్లో ఎలాంటి భూమిక పోషిస్తుంది అనే అంశాలపై అవగాహన కల్పిస్తు కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో టీపీసీసీ సోషల్ మీడియా టీంతో పాటు నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బ్యాగరి నర్సింహా,సత య్యరెడ్డి,వివిధ మండలాల సోషల్ మీడియా కోఆర్డినేటర్‌లు,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షు లు కొడంగల్ నయ్యూంలతో పాటు పార్టీ ముఖ్య నాయకు లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

దళిత వార్డు మెంబర్‌ని అవమాన పరిస్తే సహించేది లేదు

కీసరలో విలేఖరుల సవమ సమావేశంలో మాట్లాడుతున్న 2వ వార్డు సభ్యులు రామారం ప్రదీప్‌కుమార్

కీసర,ఆగస్టు22,ప్రభాతవార్తః

దళిత వార్డు మెంబర్‌ని అవమాన పరిస్తే సహించేది లేదని కీసర 2వ వార్డు మెంబర్ రామారం ప్రదీప్ హెచ్చరించారు.మంగళవా రం వార్డు సభ్యుడు కీసరలో విలేఖరుల సమావేశంలో మాట్లా డుతూ అధికారిక కార్యక్రమాల్లో తనను సర్పంచ్ నాయకపు మా ధురి పలుమార్లు కనీసం వార్డు మెంబర్‌కి ఇవ్వాల్సిన ప్రాధా న్యత కూడి ఇవ్వకుండా అవమాన పరిచిందని ఆరోపిస్తూ నిరస న వ్యక్తం చేశారు.కేవలం దళితుడిని రాజకీయంగా కక్షపూరి తంగా అనగతొక్కే ప్రయత్నం చేస్తూన్నారని సర్పంచ్‌పై ఆరో పించారు.దళితుల పట్ల సర్పంచ్ తీరును ఖండిస్తున్నామని అన్నారు.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి తనయుడు భద్రా రెడ్డి పర్యటనలో తన వార్డు పరిధిలోని అంబేద్కర్ నగర్ కాలనీ లోని పోచమ్మ ఆలయం వద్ద సర్పంచ్ తనపై వివక్ష చూపించి నన్ను కించపరిచే విదంగా మాట్లాడరన్నారు.రాజకీయంగా కింది స్థాయి నుండి ఎదుగుతున్న దళితుడిని అయిన నన్ను అవమాన పరిచిన సర్పంచ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కీసర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.అనంతరం కీసర ప్రధాన చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనకు దిగారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రామారం సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలి

-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

బొంరాస్‌పేట్,అగష్టు 22ప్రభాతవార్త

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు యువతి,యువకులు అగష్టు 21 నుంచి సెప్టంబర్ 14 వరకు ఓటరుగా పేర్లు నమో దు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సూచిం చారు.మంగళవారం ఆయన స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతు ఓటరు నమోదు కోసం ఈనెల 26,27 తేదిలతో పాటు సెప్టంబర్ 2,3 తేదిల్లో బూత్ స్థాయి లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ఓటర్ల జాబితాలో మార్పులు,చేర్పులు ఉంటే సరిచేసు కోవాలని తెలిపారు.అక్టోబర నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరు ఓటరుగా తప్పకుండా నమోదు చేసుకోవాల న్నారు.కార్యక్రమంలోఎంఆర్ఓ వెంకటేష్,ఆర్ఐ రవీంద్రాచారి లతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

రూ.3 కోట్ల 30లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు

శంషాబాద్ ఆగస్టు22,ప్రభాతవార్త :

శంషాబాద్ మండలంలోని నర్కుడ ,చౌదరిగూడ గ్రామాలలో మూడు కోట్ల 30ల క్షల రూపాయలతో చేపట్టిన వివిధ పనులకు స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకు స్థాపన,ప్రారంభోత్సవాలు చేశారు.జడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్ ,ఎంపిపి జయమ్మ శ్రీనివాస్‌తో కలిసి పలు పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మె ల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ అండదండలతో కోట్ల రూపాయల వెచ్చించి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నట్లు పేర్కొన్నారు.శంషాబాద్ మం డల పరిధిలోని నర్కుడ గ్రామంలో 50లక్షల రూపాయలతో కమ్యూనిటీ హాల్, స్కిల్ డెవలప్‌మెంట్ భవనానికి భూమిపూజ చేశారు.దీంతో పాటు 30 లక్షల రూ పాయలతో నిర్మించిన సిసి రోడ్డు పనులను ప్రారంభించారు.ప్రజలకు అన్ని అవస రాలు తీర్చడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అందుకు అనుగుణం గా అన్ని గ్రామాలలో విస్తృతంగా పనులను చేపట్టడం జరిగిందని ప్రకాష్ గౌడ్ వివరించారు.రూపాయల 20లక్షలతో చౌదరిగూడలో నిర్మించబోయే గ్రామపంచా యతీ భవనానికి శంకుస్థాపన చేశారు.రూ.54లక్షల సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.రూ.28 లక్షలతో వేసిన సిసి రోడ్డు పనులకు ప్రారంభో త్సవాలు చేశారు.ఈ సందర్భంగా జడ్పిటిసి నీరిటి తన్విరాజు ముదిరాజ్ మాట్లా డుతూ....అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.గత ప్రభుత్వలా మాదిరిగా ప్రభుత్వం కేవలం శంకుస్థా పనలకు పరిమితం కాకుండా వెనువెంటనే పనులు ప్రారంభించి ఎలాంటి జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేస్తున్నామన్నారు.ఇప్పటికే మండలంలో కోట్ల రూపాయ లు వెచ్చించి ప్రతి గ్రామంలో అంతరగత రోడ్డు,డ్రైన్స్‌ల నిర్మాణాలు పూర్తి చేయ డం జరిగిందని,ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల మేరకు ప్రతి పనిని వీలైనం త త్వరాగా పూర్తి చేసి అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు.అభివృద్ధితో సమానంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దేనిని అన్నారు.నార్కుగూడ సర్పంచ్,చౌదరిగూడ సర్పంచ్ ఎంపిటిసి గౌతమి అశోక్,మార్కెట్ చైర్మన్ వెంకటేష్ గౌడ్,సింగిల్ విండో చైర్మన్ బురుకుంట సతీష్, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి,సినియర్ నాయకుడు నీరటి రాజు ముది రాజ్,పార్టీ నాయకులు శ్రీనివాస్,గుండాల విశ్వనాథ్,నీరిటి అశోక్,శేఖర్ ముది రాజ్,కృష్ణ ముదిరాజ్,మండల అధికారులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

బిజెపిని బూత్ స్థాయిలో పటిష్టం చేయాలి

చేవెళ్లలో పార్టీ కార్యాలయంలో విలేకరులతో సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ళ మాజీ ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి

-చేవెళ్ళ మాజీ ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి పిలుపు

చేవెళ్ల ఆగస్టు 22, ప్రభాతవార్త

బూత్ స్థాయిలో పార్టీని బలోపేతనం చేయాలని చేవెళ్ళ మాజీ ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి సూచించారు.మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలంలో విలేక రుల సమావేశంలో చేవెళ్ళ మాజీ ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని 19 ఎస్సీ నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. బూత్ స్థాయి మోళాలు నిర్వహించి పార్టీ శ్రేణులను ఎన్నికలకు సమాయత్తం చేయాలన్నారు. రాష్ట్రంలో మొదటి సారిగా చేవెళ్ళలో అసెంబ్లి స్థాయి బూత్ సమ్మేళనం నిర్వహిస్తు న్నామన్నారు. పెద్ద ఎత్తున బూత్ స్థాయి నుండినాయకులు పాల్గొంటారని, చేవెళ్ల బస్ స్టేషన్‌నుండి షాబాద్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు.ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథులుగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్, సునీల్ బన్సల్,డాక్టర్ లక్ష్మణ్, వివేక్ వెంకట్‌స్వామిలు పాల్గొంటారన్నా రు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంజర్ల ప్రకాష్, రమేష్,ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మండల బిజెపి మండల శాఖ అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి,రంగారెడ్డి జిల్లా ఓబిసి కార్యవర్గ సభ్యులు చీర శ్రీనివాస్, వెంకట్‌రామరెడ్డి అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి,శ్రీపాల్‌రెడ్డి, చం ద్రశేఖర్‌రెడ్డి, అశోక్, అభి, క్రిష్ణా, బిజెవైఎం కార్యవర్గ సభ్యులు గుడిపల్లి మధుసూ దన్‌రెడ్డి, బిజెవెఎం అధ్యక్షుడు బండారి చంద్రశేఖర్‌రెడ్డి, ఐటి సెల్ అధ్యక్షుడు అభిషేక్‌రెడ్డి బిజెవైఎం నాయకులు నరేష్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల నేతలతో జిల్లా అడిషనల్ కలెక్టర్ సమావేశం

రాజకీయ నేతల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్

కొడంగల్ రూరల్, ఆగస్టు 22 ప్రభాతవార్తః

వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ వివిధ రాజకీయ పార్టీల నేతలతో ఓటరు జాబితాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నేతలు, నియోజకవర్గంలోని బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, కొడంగల్ మండలాల తహసీల్దార్‌లు వెంక టేశ్, సి.విజయ్‌కుమార్, బి.విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణకు రాజకీయ నేతలు తమ సహ కారం అందించాలన్నారు. ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు, నూతన ఓటర్ల నమోదు దర ఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి తుది జాబితాను విడుదల చేస్తామని తెలిపారు. ఈ నెల 26, 27, సెప్టెంబర్ 2, 3 తేదిల్లో ఓటరు జాబితాతో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేక శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. శిబిరాల్లో ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులు చేసుకునేందుకు అవకాశం ఉంటుంద న్నారు. సమావేశంలో వివిధ పార్టీల నాయకులు కృష్ణంరాజు, ఎండీ.ముస్తాక్, రమేశ్‌బా బు, ఆసిఫ్‌ఖాన్, ఎస్‌బీ.గుల్షన్, కే.చంద్రప్ప, ఇందనూర్‌బషీర్, అశోక్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

దౌల్తాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్తః మండల పరిధిలోని బిచ్చాల్ గ్రామ పాఠశాలలో స్కావెంజర్‌గా విధులు నిర్వహిస్తున్న బాబు భార్య జమీలబేగం పంట పొలంలో కూలీ పనులకు వెళ్లగా ఆకస్మత్తుగా గుండె పోటు రావడంతో అక్కడిక్కడే మృతి చెందింది. ఆమె కు నలుగురు సంతానం. కుటుంబాన్ని పోషించే జమీల బేగం మృతి చెందడంతో ఆ కు టుంబం దిక్కుతోచని స్థితిలో ఉండగా ఉపాధ్యాయుల సహకారంతో రూ.55100 జమ చేసి మంగళవారం దౌల్తాబాద్ కాంప్లెక్స్ హెచ్ఎం ఉషన్న చేతుల మీదుగా ఆ బాధిత కుటుంబానికి అందించారు. అదే విధంగా విద్యావలంటీర్‌లు, అంగన్‌వాడీ టీచర్‌ల సహకా రంతో రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు